ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

05-07-2025, శనివారం



గ్రామీణ, పట్టణ ప్రాంతాల వారీగా స్కూళ్ల ఏర్పాటు

## కేంద్రం మెడలు వంచి దేశవ్యాప్తంగా కులగణన సాధించాం - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం** మెడలు వంచి జనగణనలో కుల గణన చేసేలా చేయడంలో మనం విజయం సాధించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గాంధీభవన్లో టిపిసిసి విస్నతస్థాయి కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కులగణన, సామాజిక న్యాయం, అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు అమలు పరుస్తూ దేశంలోనే అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో మనం చాలా విజయాలు సాధించాం నేను పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 45 లక్షల మంది క్రియాశీలక సభ్యత్వం చేసుకున్నామని గుర్తుచేశారు. యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన వారికి చాలా మందికి మన ప్రభుత్వంలో పదవులు వరించాయని ఆయన తెలిపారు. పార్టీ పదవులను క్యాజువల్గా తీసుకోవద్దు ప్రజల్లోకి వెళ్ళి నాయకులుగా ఎదగడానికి ఉపయోగించుకోవాలని ఆయన హితవు చెప్పారు. పార్టీ పదవులతోనే మీకు గుర్తింపు, గౌరవం ప్రజలతో సంబంధాలు పెంచుకోవడానికి ఒక పని ముట్టుగా ఉపయోగపడి రాజకీయాల్లో మీ ఎదుగుదలకు భవిష్యత్ లో ప్రజాసేవచేయడానికి పోటీ చేసే అర్హతను తీసుకొస్తాయని తెలిపారు. రాబోయే రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయి రాబోయే రోజుల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషను, జమిలి ఎన్నికలు ప్రభావితం >>2

## పోలవరం బనకచర్ల పథకంపై లోతైన అధ్యయనం చేయండి

-ప్రభుత్వానికి ఆలోచనపరుల వేదిక తరపున టి.లక్ష్మీనారాయణ విజ్ఞప్తి అనంతపురం
-2005లో పర్యావరణ అనుమతులు మంజూరు చేశామని ఒడిస్సా, చత్తీష్ ఘడ్ రాష్ట్రాలు దాఖలు
-1980లో గోదావరి ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పుకు, ఆంధ్రప్రదేశ్ పునర్వవస్తీకరణ చట్టం
-2014కు లోబడి మాత్రమే ప్రాజెక్టులను రెండు రాష్ట్రాలు



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా** చేపట్టాలని ప్రయత్నాలు చేస్తున్న పోలవరం బనకచర్ల పథకం విషయంలో నేను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న చందంగా వ్యవహరించకుండా విజ్ఞతతో పునరాలోచించి నీటిపారుదల రంగానికి చెందిన నిపుణులు, జలవనరుల అధ్యయనకారులతో, లోతుగా చర్చించి తగు, నిర్ణయం తీసుకోవాలని ఆలోచన పరుల వేదిక తరపున నీటిపారుదల నిపుణులు టి. లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజప్తి చేశారు. పోలవరం బనకచర్ల పథకంపై రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రీ ఫిజిబులిటీ రిపోర్ట్ను కేంద్ర పర్యావరణ అధ్యయన కమిటీ తిరుగుతపాలలో వెనక్కు పంపిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని వెనక్కి పంపడం ద్వారా మాకు ఆశ్చర్యం కలిగించలేదని, అది అత్యంత లోపాఇష్టంగా ఉండడమే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు.పర్యావరణ అనుమతులు మంజూరు చేశామని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ ప్రస్తావించిన అంశాలను పరిశీలిస్తే, గోదావరిలో వరద నీటి లభ్యతపై కేంద్ర జలవనరుల సంఘం అభిప్రాయాన్ని ముందుగా ఆంధ్రప్రదేశ్ తీసుకోవాలి, పోలవరం ప్రాజెక్టుకు 2005లో పర్యావరణ అనుమతులు మంజూరు చేశామని, ఒడిస్సా, చత్తీష్ ఘడ్ రాష్ట్రాలు దాఖలు చేసిన వ్యాజ్యాలు న్యాస్థానంలో విచారణలో ఉన్నాయన్నారు. అంతరాష్ట్ర అంశాలు, గోదావరి ట్రిబ్యూనల్ తీర్పుతో కూడా ముడిపడి ఉన్నందున, పెద్ద ఎత్తున అటవీ భూముల సేకరణ, టైగర్ పారెస్ట్ అయిన నల్లమల అడవుల గుండా నిర్మించబడే పథకంగా రూపొందించబడిందన్నారు.వాస్తవిక దృష్టితో పరిశీలిస్తే ఇవన్నీ సంక్లిష్టమైన సమస్యలే అని పేర్కొన్నారు. ఈ అంశాలను మేము గత మీడియా సమావేశంలోనే స్థూలంగా ప్రస్థావించినట్లు గుర్తు చేశారు. ఒడిస్సా, రాష్ట్రాల్లో బిజెపి, ఆంధ్రప్రదేశ్లో కూటమి, కేంద్రంలో మోడీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉన్నాయి.నేడు మళ్లీ ఇంకోసారి విజప్తి చేస్తున్నామన్నారు కావున పోలవరంపైన, వంశధార ట్రిబ్యూనల్ తీర్పుపైన సుప్రీం కోర్టులో పెండింగ్లో ఉన్న వ్యాజ్యాలపై చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. నేడు మళ్లీ ఇంకోసారి విజప్తి చేస్తున్నామన్నారు. నదీ జలాల హక్కులపై మన రాష్ట్రముఖ్యమంత్రి తెలంగాణనిర్మించుకుంటున >>2

## ఎవరు వెళ్లినా పార్టీకి పోయేదేం లేదు

**రామచంద్రరావు హైదరాబాద్ :** తెలంగాణ బిజెపిలోని అసమ్మతి నేతలపై ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. బిజెపిలో ఎంత పెద్ద నాయ కుడు అయినా పార్టీ సిద్ధాంతానికి, క్రమశిక్షణకు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. పార్టీ నిబంధనలను, క్రమశిక్షణను మీరితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కంటే ఎవరూ ఎక్కువ కాదని, ఎవరు పార్టీ నుంచి వెళ్లిపోయినా పెద్ద నష్టమేం లేదని తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు బల్ రాజ్ మధోక్ కూడా పార్టీ నియమాలను మీరితే సస్పెండ్ చేశారనే విషయాన్ని అందరూ గుర్తుపెట్టు కోవాలన్నారు. అయితే ఇటీవల పార్టీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ గురించే రామచందర్రావు పరోక్షంగా ఈ వ్యాఖ్యలు అని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. న్యాయాన్ని, రాజ్యాంగ విలువలను ఖూనీ చేసింది కాంగ్రెస్పదే పదే ప్రజలను మభ్యపెట్టే నినాదాలు చెప్పే కాంగ్రెస్ వాటికి విరుద్ధంగా పనిచేయడమే తన నిజమైన ధోరణి. తెలంగాణ వంటకాళ పుస్తకాలు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సామాజిక న్యాయానికి తూట్లు కాంగ్రెస్ న్యాయ అంటూ పొడుస్తున్న సామాజిక సమరభేరి మరోసారి తెలంగాణ ప్రజలను మాయ చేయాలని ప్రయత్నం చేస్తోందని రామ చందర్రావు ఆరోపించారు. ఏడాదిన్నర పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోయిన ప్రభుత్వం ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నిం చారు. జై బాపు అంటూ నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ, గాంధీజీ కలల గ్రామ స్వరాజ్యాన్ని నిర్వీర్యం చేసిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల



ఎన్నికలు జరపకపోవడం, గ్రామాభివృద్ధి పనుల బిల్లులకు రూ.1,200 కోట్లు పెండింగ్ లో పెట్టడం ఇవన్నీ గాంధీజీ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. జై భీమ్ అంటూ నినదిస్తున్న కాంగ్రెస్, వాస్త వంగా లగచర్ల, కొండగల్ వంటి ప్రాంతాల్లో గిరిజనుల భూములు లాక్కొని, పోడు భూములపై బుల్డోజర్లు పంపి, ఎస్టీ రైతులపై కేసులు బనాయించి, గురుకులాల మూసివేతలతో దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు.ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందన్నారు జై సంవిధాన్ అని పఠించే ముందు కాంగ్రెస్ పార్టీ తన చరిత్రను గమనిం చాలన్నారు. 1975లో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన పార్టీకి రాజ్యాంగంపై బోధనలు చెప్పే >>2



## హైదరాబాద్‌లో వీసా కోసం పేదింటి అమ్మాయిలతో పెళ్లిళ్లు!

**హైదరాబాద్ నగరంలో విదేశీయుల** మోసాలకు ఓ కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. పూర్వంలో గల్ఫ్ షేక్‌లు చేసిన మోసాల తరహాలోనే, ఇప్పుడు కొంతమంది నైజీరియన్‌లు కాంట్రాక్ట్ మ్యారేజ్ అనే కొత్త కుట్రను అమలు చేస్తున్నారు.వీసా గడువు ముగిసిన తర్వాత దేశం విడిచిపెట్టాల్సి ఉన్న నైజీరియన్లు, చట్టబద్ధంగా ఉండేందుకు స్థానిక యువతులతో ఒప్పంద పెళ్లిళ్లకు పాల్పడుతున్నారు. ఇది ఇప్పుడు హైదరాబాద్ పోలీసులకు తలదోసిన కంటై మారింది.విద్య, వ్యాపారం పేరిట భారతదేశానికి వచ్చిన వీరిలో కొంతమంది, డ్రగ్స్ స్మగ్లింగ్, సైబర్‌మోసాలకు పాల్పడు తున్నారు. గడువు ముగిసినా వెళ్ళకుండా, న్యాయ వ్యవస్థను ఆసరాగా మార్చుకుని కాలయాపన చేస్తున్నారు.ఇటు పోలీసులతో గొడవ పడటం, అర్థం లేని డ్రగ్స్ కేసుల్లో పట్టుబడటం వంటివి కావాలని చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ కేసుల్లో న్యాయపోరాటం పేరిట దేశంలోనే ఉండేందుకు బలమైన అడ్డుకట్ట వేస్తున్నారు. పేద కుటుంబాలు లక్ష్యం - డబ్బుతో దళారుల ఎత్తుగడలు నైజీరియన్ల వద్ద ఉన్న అక్రమ డబ్బును ఉపయోగించి, దళారుల సహాయంతో పేద కుటుంబాలను మోసం చేస్తున్నారు. పెద్దలతో చర్చించి యువతులను కాంట్రాక్ట్ పెళ్లికి ఒప్పిస్తున్నారు.పెళ్లి జరిగిన కొన్ని నెలల తర్వాత, ఆ మహిళలను వదిలేసి పరారవుతున్నారు. ఇలా జీవితాంతం బాధపడాల్సిన పరిస్థితిలో ఆ యువతులు చిక్కుకుంటున్నారు. పోలీసుల దృష్టి - ముఠాల గుర్తింపు దిశగా దర్యాప్తు ఈ దందాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. నైజీరియన్ల కాంట్రాక్ట్ పెళ్లిళ్ల వెనుక ఉన్న ముఠాలపై ఆధారాలు సేకరిస్తున్నారు. రాజస్థాన్ నుండి హైదరాబాద్ వరకు వారి కదలికలపై నిఘా పెంచారు.

## తెలంగాణ లో కొత్తగా 157 సర్కారీ బడులు



### గ్రామీణ, పట్టణ ప్రాంతాల వారీగా స్కూళ్ల ఏర్పాటు

**తెలంగాణ రాష్ట్రంలో విద్యావృద్ధి** దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా 157 ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో కనీసం 20 మంది విద్యార్థుల సంఖ్య ఉన్న ప్రదేశాల్లో కొత్త బడులను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.తెలంగాణ పర్యాటక ప్యాకేజీలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల వారీగా స్కూళ్ల ఏర్పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల వారీగా స్కూళ్ల ఏర్పాటు మొత్తంగా 571 స్కూళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా తొలి దశగా వెంటనే 157 స్కూళ్లను ప్రారంభించాలని నిర్ణయించగా, అందులో గ్రామాల్లో 63, పట్టణాల్లో 94 పాఠశాలలు ఉన్నాయి. సంబంధిత జిల్లా విద్యా అధికారి (డీఈవీ)లకు వీటిని త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.వసతుల కల్పనకు తగిన బడ్జెట్ కొత్తగా ప్రారంభించే ఈ సర్కారీ పాఠశాలలకు అవసరమైన ఫర్నీచర్, బోర్డులు, పాఠ్య పుస్తకాలు, విద్యా సామగ్రి తదితర అంశాల కోసం అవసరమైన బడ్జెట్‌ను కలెక్టర్ల ద్వారా సమకూర్చనున్నారు. విద్యారంగ అభివృద్ధికి ఇది కీలకమైన ముందడుగుగా ప్రభుత్వం భావిస్తోంది. అందరికి విద్యా హక్కు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అధికార వర్గాలు వెల్లడించాయి. మొత్తంగా 571 స్కూళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా తొలి దశగా వెంటనే 157 స్కూళ్లను ప్రారంభించాలని నిర్ణయించగా, అందులో గ్రామాల్లో 63, పట్టణాల్లో 94 పాఠశాలలు ఉన్నాయి. సంబంధిత జిల్లా విద్యా అధికారి లకు వీటిని త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.వసతుల కల్పనకు తగిన బడ్జెట్ కొత్తగా ప్రారంభించే ఈ సర్కారీ పాఠశాలలకు అవసరమైన ఫర్నీచర్, బోర్డులు, పాఠ్య పుస్తకాలు, విద్యా సామగ్రి తదితర అంశాల కోసం అవసరమైన బడ్జెట్‌ను కలెక్టర్ల ద్వారా సమకూర్చనున్నారు. విద్యారంగ అభివృద్ధికి ఇది కీలకమైన ముందడుగుగా ప్రభుత్వం భావిస్తోంది. అందరికి విద్యా హక్కు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అధికార వర్గాలు వెల్లడించాయి.

## బంగాళాఖాతంలో ద్రోణి ప్రభావం.. ఏపీలో మూడు రోజుల పాటు వర్షాలు



**ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు** కురిసే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వాతావరణ శాఖ తాజా ప్రకటన ప్రకారం, రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ వర్షాలకు ప్రధాన కారణంగా ఈశాన్య అరేబియా సముద్రం నుంచి వాయవ్య బంగాళాఖాతం వరకు విస్తరించిన ద్రోణి వ్యవస్థను గుర్తించామని వాతావరణ శాఖ తెలిపింది.ఇది ఉత్తర గుజరాత్ నుండి పశ్చిమ బెంగాల్‌లోని గంగా తీరం వరకు వ్యాపించి ఉంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ మీదుగా సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, యానాం మీదుగా నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి. ఐఎండీ కూడా దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. శనివారం శ్రీకాకుళం,విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరిసీతారామరాజు, ఏలూరు,తూర్పుగోదావరి జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.మోస్తరు వర్షాలు కురుస్తాయని కొన్ని చోట్ల ఉరుములతో అలాగే మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది అని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.ఉత్తర కోస్తా, యానాంలో >>2

## మొహరం సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : సిపి సివి ఆనంద్



**చార్మినార్ (హైదరాబాద్):** మొహరం సంతాప దినాలను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్, డిజి సీవీ ఆనంద్ తెలిపారు. మొహరం ఎనిమిదివ రోజు సందర్భంగా శుక్రవారం ఆయన పాతబస్తీ డబీరురలోని బీబీకా ఆలంను సందర్శించి పుష్ప గుచ్ఛాలు, దట్టీలు సమర్పించారు. మొహరం సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు.సీపీ సివి ఆనంద్ >>2

## సొంత పొలంలోనే దుక్కి దున్నిన ఉత్తరాఖండ్ సీఎం

**ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి** పుష్కర్ సింగ్‌ధామి తాజాగా రైతు పాత్రలో ప్రత్యక్షమవడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా అధికారిక సమావేశాలు, సమీక్షలు, పాలనాపరమైన తీర్మానాలతో నిత్యం బిజీగా ఉండే ఓ ముఖ్యమంత్రి, అలా నాగలి పట్టి పొలంలోకి దిగితే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. అదే చేశారు సీఎం ధామి. కాళ్ళకు మట్టికాపి, కుడిచేతితో నాగలి పట్టి, కాడెద్దుల మధ్య మట్టిలో నడిచారు. ఇది ఆయన శ్రమకు విలువనిచ్చే వ్యవసాయంపై ప్రేమను వెల్లడించడమే కాదు, రైతులకు మద్దతుగా నిలిచిన ప్రామాణిక ఉదాహరణ కూడా.సంప్రదాయ పద్ధతులకే మొగ్గు ఉత్తరాఖండ్‌లోని ధామి స్వగ్రామంలో జరిగింది. ముఖ్యమంత్రి ధామి తన సొంత పొలంలో సంప్రదాయ పద్ధతిలో వ్యవసాయ పనులు చేపట్టారు. కాడెద్దులతో నాగలి పట్టి పొలాన్ని దుక్కి దున్నారు.వరి నాట్లు - ప్రజలతో కలిసి పొలం దుక్కిన తర్వాత, అక్కడున్న స్థానిక రైతులతో కలిసిపోయి ఉత్సాహంగా వరి నాట్లు వేశారు. సీఎం సామాన్యుడిలా వ్యవసాయ పనుల్లో నిమగ్నమవ్వడంతో ఈ దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.భారీ వర్షాలు - వ్యవసాయానికి ఆశా కిరణం ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ కారణంగా వ్యవసాయ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. రైతులంతా వరి నాట్లు వేసే పనుల్లో నిమగ్నమయ్యారు. ఇదే సమయంలో రైతులకు భరోసా



వీటన్నింటికి మించినట్లు, పుష్కర్ సింగ్ ధామి రాజకీయాల్లో అనుభవం ఉన్నప్పటికీ, పరిపాలనలో అందరితో సక్రమ సంబంధాలు ఉంచుకోవడంలో విఫలమయ్యారని సూచిస్తున్నారు పర్యవేక్షకులు. కల్పిస్తూ వారిలో ఒకరిగా సీఎం ధామి పొలం పనుల్లో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, మరోవైపు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతుండటం, వరదలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది.

## తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు

తెలంగాణ రాష్ట్రంలో రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టింది. రహదారి భద్రతను పెంచడం, ప్రజల ప్రాణాలను కాపాడడం, రవాణా నిబంధనలు ఖచ్చితంగా అమలయ్యేలా చూడడం లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిరక్ష్యంగా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లపై చర్యలు తీసుకుంటోంది.2023 డిసెంబరు నుంచి 2025 జూన్ వరకు రాష్ట్రవ్యాప్తంగా 18,973 డ్రైవింగ్ లైసెన్సులను సస్పెండ్ చేసినట్లు రవాణాశాఖ శుక్రవారం విడుదల చేసిన ప్రగతి నివేదిక లో వెల్లడించింది. మద్యం తాగి డ్రైవింగ్ చేయడం, అతి వేగం, మాదకద్రవ్యాలు సేవించి వాహనం నడపడం వంటి తీవ్ర ఉల్లంఘనలు ఈ సస్పెన్షన్లకు ప్రధాన కారణాలుగా అధికారులు వెల్లడించారు.ఎవరైనా చట్టాలను ఉల్లంఘిస్తే వారు ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు.ఇక ఇతర రాష్ట్రాల మాదిరిగా వాహన రిజిస్ట్రేషన్, ఇతర సేవలను




సులభతరం చేయడానికి వాహన్ అప్లికేషన్‌ను అమలు చేయనున్నట్లు చెప్పారు.తెలంగాణ పర్యాటక ప్యాకేజీలు మినహాయింపులు లభించినట్లు నివేదికలో వెల్లడించారు.ఈ డిజిటల్ సేవలు ఆగస్టు చివరినాటికి ప్రారంభం కానున్నాయి. ఇది పౌరులకు రవాణా శాఖ సేవలను వేగంగా, సులువుగా పొందేందుకు వీలు కల్పిస్తుందని రవాణాశాఖ అధికారులు వెల్లడించారు..ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ప్రోత్సాహానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈవీ పాలసీ కింద >>2

# ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన కేసీఆర్



తెలంగాణ రాజకీయాల్లో కీలక నాయకుడిగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్నారు. ఆయన గురువారం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరగా, శనివారం ఉదయం వైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్యం మెరుగుపడి, డిశ్చార్జ్ అయ్యారు. ఆ తర్వాత నేరుగా ఆయన తన నివాసమైన నందినగర్‌కు చేరుకున్నారు.తెలంగాణ వంటకాళ పుస్తకాలు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన కేసీఆర్ హుటాహుటిన ఆసుపత్రిలో చేరిక ఈ నెల 3వ తేదీన కేసీఆర్ కు తీవ్రమైన జ్వరంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరగడం, సోడియం స్థాయిలు పడిపోవడంతో కేసీఆర్‌ను కుటుంబసభ్యులు హుటాహుటిన యశోద ఆసుపత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందించారు.ఆరోగ్య స్థితిపై వైద్యుల ప్రకటన శనివారం ఉదయం యశోద ఆసుపత్రి వైద్యులు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఆయన రక్తంలో చక్కెర, సోడియం స్థాయిలు సాధారణ స్థితికి చేరాయని స్పష్టం చేశారు. జ్వరం కూడా తగ్గడంతో నిన్నటి నుంచే ఆయన ఉత్సాహంగా ఉన్నారని, పార్టీ నేతలతో కూడా మాట్లాడారని తెలిసింది. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడటంతో ఆయన్ను డిశ్చార్జ్ చేసేందుకు వైద్యులు అనుమతించారు.కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నప్పటికీ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. కేసీఆర్ ఆరోగ్యం మెరుగుపడటంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# కమల్ హాసన్ కు బెంగళూరు కోర్టు హెచ్చరిక

**ప్రముఖ సినీ నటుడు, లోకనాయకుడు** కమల్ హాసన్ కు బెంగళూరు సివిల్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కన్నడ భాష లేదా సంస్కృతి గౌరవానికి భంగం కలిగించేలా ఇకపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని ఆయన్ను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.థగ్ లైఫ్" ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్య గత నెలలో తన థగ్ లైఫ్ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా కమల్ హాసన్ మాట్లాడుతూ కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు కర్ణాటకలో తీవ్ర దుమారాన్ని రేపాయి. పలు కన్నడ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కమల్ క్షమాపణ చెప్పడానికి నిరాకరించడంతో వివాదం మరింత ముదిరి, కర్ణాటకలో "థగ్ లైఫ్ సినిమా విడుదల కూడా నిలిచిపోయింది.కమల్ హాసన్‌కు బెంగళూరు కోర్టు సమన్లు కమల్ హాసన్‌కు బెంగళూరు కోర్టు సమన్లు భాషా చారిత్రక విషయాల్లో వివాదం ఈ నేపథ్యంలో కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మహేశ్ వూరాలా. కమల్ వ్యాఖ్యలపై బెంగళూరు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన అడిషనల్ సిటీ సివిల్ అండ్ సెషన్స్ జడ్జి ఎన్.ఆర్. మధు కన్నడ భాష, సాహిత్యం, భూమి, సంస్కృతికి వ్యతిరేకంగా ఎలాంటి ప్రకటనలు చేయకుండా కమల్‌పై ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతేగాక ఆగస్టు 30న జరగనున్న తదుపరి విచారణకు కమల్‌ను వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశిస్తూ సమన్లు కూడా జారీ చేశారు.కమల్ హాసన్ స్పందన ఇప్పటివరకు ప్రత్యక్ష స్పందన లేదు.అయితే, తన వ్యాఖ్యలు తప్పుగా అర్థం చేసుకున్నారని గతంలో కొన్ని సందర్భాల్లో చెబుతూ ఉన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో విఐపి దర్శనాలు రద్దు

**ఇంద్రకీలాద్రి (విజయవాడ):** దుర్గమ్మవారి ఆలయానికి సోలార్ పవర్ పనుల్లో పురోగతి పై ఇఓ వికె శీనా నాయక్ చర్యలు చేపట్టారు. గత జూన్ 25న సోలార్ ప్లాంట్ను సందర్శించి అక్కడ మిగులు విద్యుత్ కు సంబంధించిన మీటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం నాడు రాష్ట్ర ఏపిసిపి డిసిఎల్ చైర్మన్ ఎండి పొగాకు పుల్లారెడ్డి, దుర్గమ్మవారి ఆలయానికి ఆయనకు వివరాలు తెలిపారు. దీంతో ఆయన వెంటనే స్పందించి నెట్ మీటర్ ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని ఇఓకు హామీ ఇచ్చారు. చాలాకాలంగా ఈ విషయంలో జరుగుతున్న జాప్యానికి ఇఓ చర్యలతో ఫుల్ స్టాప్ పడనుంది. దీంతో ఆలయానికి సోలార్ పవర్ ద్వారా ఆదాయం సమకూరే అవకాశముంది.దుర్గమ్మ ఆలయంలో విఐపి దర్శనాలు దుర్గమ్మ ఆలయంలో విఐపి దర్శనాలు రద్దు పొగాకు పుల్లారెడ్డి దుర్గమ్మవారిని దర్శించుకున్న సందర్భం ఈ సందర్భంగా పొగాకు పుల్లారెడ్డి దుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. ఆయనకు ఇఓ దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ వారికి పలువురు భక్తబృందాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి శుక్రవారం ఆషాడం సారెను సమర్పించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ పలు ప్రాంతాలకు చెందిన బృందాలు తమ ఇంటి ఆడపడుచుగా భావించి దుర్గమ్మవారికి సారె సమర్పించారు.



ఆషాడం సారె సమర్పించిన భక్తుల బృందాలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అన్నప్రసాదాలు అందించారు. శుక్రవారం మధ్యాహ్న సమయంలో విఐపి దర్శనాల రద్దు చేశారు. దుర్గమ్మవారిని శుక్రవారం నేషనల్ ట్రైబల్ వెల్ఫేర్ కు చెందిన కేంద్ర అధికారుల బృందం, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం ఎం నాయక్ దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో ఇఓ వికె శీనా నాయక్ పలు ప్రదేశాలను పరిశీలించారు. భక్తులతో స్వయంగా ముచ్చటించి వారికందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇఓ పొంగల్షద్దు, క్లోక్రం, చెప్పులస్టాండ్, తాగునీటి సౌకర్యం పరిశీలించారు. మెరుగుఅయిన సౌకర్యాలపై భక్తులకు అధికారులకు సూచనలు, సలహాలు చేయడానికి వీలుగా ఏర్పాట్లు చేశారు.

# నంద్యాల లో స్కూల్ బస్సు కింద పడి నాలుగేళ్ల చిన్నారి మృతి

**నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ** లో ఓ కుటుంబంలో శోకం అలముకుంది. పాఠశాలకు వెళ్లిన తొలిరోజే చిన్నారి ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది.పాఠశాలకు వెళ్లిన తొలి రోజు వివరాల్లోకి వెళ్తే.. ఆళ్లగడ్డ లోని ఎంవీ నగర్‌కు చెందిన శ్రీధర్, వనజ దంపతుల కుమార్తె హరిప్రియ (4) ఓ ప్రైవేటు పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతోంది. నిన్న చిన్నారి తొలిరోజు పాఠశాలకు వెళ్లింది. పాఠశాల నుంచి సాయంత్రం బస్సులో తిరిగి వచ్చిన చిన్నారి, ఇల్లు దాటేందుకు బస్సు ముందు నుంచి రోడ్డు దాటే ప్రయత్నంలో ప్రమాదానికి గురైంది.డ్రైవర్ నిర్లక్ష్యం: చిన్నారి జీవితం అర్ధాంతరంగా ముగిసింది బస్సు డ్రైవర్ ముందు భాగాన్ని గమనించకుండానే బస్సును ముందుకు పోనిచ్చాడు. ఈ ప్రమాదంలో చిన్నారి బస్సు టైర్ల కింద పడి ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన అందరినీ తీవ్ర ఆవేదనలో ముంచేసింది. చిన్నారిని నిశ్చలంగా నేలపై పడిపోయిన దృశ్యం చూసిన స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. పాఠశాలకు వెళ్లిన తొలిరోజే తమ బిడ్డ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేంద్రం మెడలు వంచి దేశవ్యాప్తంగా కులగణన సాధించాం

>>2 చేయబోతున్నాయి అని ఆయన వివరించారు.నూతన నాయక త్వానికి 2029 ఎన్నికలు వేదిక కావాలి యువత నుంచి కొత్త నాయకత్వం రావాలి అంటే మీరు నాయకులుగా ఎదగాలంటే ఇప్పటి నుంచే కష్టపడాలి అని రేవంత్ ఆకాంక్షను వ్యక్తం చేవారు గ్రామాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమన్వయంతో పనిచేయాలి అపుడు మీకు ప్రజల సమస్యలు తెలుస్తాయని అంతే కాదు మన ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని ఆయన హితవు చెప్పారు. మనందరం కలిసికట్టుగా ఈరోజు నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుని కష్టపడి మళ్లీ రెండోసారి కాంగ్రెస్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్రంలో వచ్చే పదేళ్ల కాంగ్రెస్ దే అధికారం అని ఆశాభావం వ్యక్తంచేశారు. సుదీర్ఘ కాలం ప్రజా ప్రతి నిధిగా ఎన్నికైన అరుదైన ఘనత ఖర్గేది వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు.

# పోలవరం బనకచర్ల పథకంపై లోతైన అధ్యయనం చేయండి

>>2 ప్రాజెక్టులను నేనెప్పుడూ వ్యతిరేకించలేదని, గోదావరిలో 3వేల టీఎంసీలు సముద్రంలో కలిసిపోతున్నాయని, మేము ప్రాజెక్టును నిర్మించుకుంటాం, మీరు కూడా ప్రాజెక్టులు నిర్మించుకోండి అటూ చేసిన వ్యాఖ్యలపై గతంలోనే స్పందించి, సద్విమర్శ చేశామన్నారు. 1980లో గోదావరి ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పుకు, ఆంధ్రప్రదేశ్ పునర్వవస్తీకరణ చట్టం2014కు లోబడి మాత్రమే ప్రాజెక్టులను రెండు రాష్ట్రాలు నిర్మించుకోవాలని, అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండా నిర్మిస్తున్న ప్రాజెక్టులను వ్యతిరేకించాలన్న అభిప్రాయాన్ని నాడు చెప్పామని నేడు పునరుద్ఘాటిస్తున్నామన్నారు. తెలంగాణ వంటకాళ పుస్తకాలు రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులు రాష్ట్ర విజభజన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య గోదావరి జలాల పంపిణీకి సంబంధించి అస్పష్టత కొనసాగుతోందని, రెండవ అపెక్స్ కౌన్సిల్ సమావేశం మినిట్స్లో కూడా రికార్డు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పూర్వరంగంలో తెలంగాణ వాటా 968 టీఎంసీలంటూ ఓ కాకిలెక్క చెబుతూ వెయ్యి టీఎంసీలు తమకు కేటాయిస్తూ రాత పూర్వకంగా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ 485 టీఎంసీలకు మించి వాడుకునే హక్కు లేదని జులై 1న తెలంగాణ శాసనసభ్యుల సమావేశంలో రాష్ట్ర జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి సమక్షంలోనే పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేస్తూ వ్యాఖ్యానించడం అత్యంత గర్హనీయం అన్నారు. కృష్ణా నది జలాలపై మాట్లాడుతూ.. తెలంగాణాలో 68శాతం కృష్ణా బేసిన్ ఉన్నదని, 555 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఎవరు వెళ్లినా పార్టీకి పోయేదేం లేదు

>>2 అర్హత లేదన్నారు. ఇవన్నీ మరిచినట్టుగా మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వచ్చారు. కానీ ప్రజల మనసులో ఉన్న అసలైన ప్రశ్న ఒక్కటే ఖర్గే, కాంగ్రెస్ పార్టీ ఏ మొహం పెట్టుకుని సభ నిర్వహిస్తోందని నిలదీశారు. 205 దోచుకోవడానికి ఏమి మిగిలింది? కర్ణాటక, హిమాచలప్రదేశ్, తెలంగాణ, ఈ మూడు రాష్ట్రాలూ కాంగ్రెస్ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని ఆయన ఆరోపించారు. తెలంగాణలో 6 గ్యారంటీలు,13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందన్నారు. కులగణన పేరిట బిసిలకు అన్యాయం చేసి, ముస్లింలను బిసి కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ప్రశ్నించి ఆయన కాంగ్రెస్ హామీలు మాటలకే పరిమితమై పోయాయని, మాయ నినాదాలతో ప్రజలను మోసం చేయడమే ఈ ప్రభుత్వ ధోరణి అన్నారు. కాంగ్రెస్ ఈ సభ నిర్వహించేది సామాజిక న్యాయం కోసం కాదు సామాజిక న్యాయానికి తూట్లు పొడవడానికే. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

# బంగాళాఖాతంలో ద్రోణి ప్రభావం.. ఏపీలో మూడు రోజుల పాటు వర్షాలు

>>2 తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురుస్తాయి. గంటకు 40 50 కి.మీ వేగంతో బలమైన గాలులు వీస్తాయని అంచనా వేస్తున్నారు. దక్షిణ కోస్తాలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందంటున్నారు. రాయలసీమలో ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి నుండి మోస్తరు వానలకు ఛాన్స్ ఉందంటున్నారు.అలాగే ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు భారీ వర్ష సూచన ఉందని ఐఎండీ తెలిపింది.అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి మరొకవైపు, తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి.దీంతో ప్రజలు సీజనల్ వ్యాధుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధం సరిగా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. కలుషిత నీరు కారణంగా వ్యాధులు వస్తాయని, అతిసారం, విషజ్వరాలు వ్యాప్తి చెందుతాయంటున్నారు. గిరిజన గూడేలు, తండాల్లోని ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అంటున్నారు.

# తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్‌లు రద్దు

>>2 పరిమితి లేకుండా 100 శాతం రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపులను అందిస్తోందన్నారు. 2024 నవంబరు 16 నుంచి 2025 జూన్ 30 వరకు 49,633 ఈవీలకు రూ.369.27 కోట్ల మేర మినహాయింపులు లభించినట్లు నివేదికలో వెల్లడించారు. తెలంగాణ వాహనాలకు రిజిస్ట్రేషన్ కోడ్ టీఎస్‌ను 2024 మార్చి 15 నుంచి టీజీగా మార్చినట్లు చెప్పారు. ఈ ఏడాది జూన్ 30 నాటికి 13.05 లక్షల వాహనాలు టీజీ కోడ్‌తో మార్చబడ్డాయన్నారు. జారీ ప్రక్రియలో పారదర్శకతను పెంచుతుందన్నారు.డ్రైవింగ్ నైపుణ్యాన్ని మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా పరీక్షించేందుకు 25 ద్విచక్ర వాహనాల ట్రాక్‌లు, 27 ఫోర్‌వీలర్, 5 భారీ వాహనాల ట్రాక్‌లను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లుగా మార్చేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. ఇది డ్రైవింగ్ లైసెన్సుల జారీ ప్రక్రియలో పారదర్శకతను పెంచుతుందన్నారు. వాహన ఉద్గారాలను పర్యవేక్షించడానికి కాలుష్య టెస్టింగ్ సెంటర్ల ను కేంద్రీకృత ఐటీ ఆధారిత వ్యవస్థతో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. ఇది వాహన కాలుష్యాన్ని మరింత సమర్థవంతంగా నియంత్రించడానికి సహాయపడుతుందని రవాణా శాఖ అధికారులు తెలిపారు.

# మొహరం సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : సిపి సివి ఆనంద్

>>2 మాట్లాడుతూ ఈ సందర్భంగా సీపీ సివి ఆనంద్ మాట్లాడుతూ మొహరం ప్రారంభానికి ముందే ప్రభుత్వం తరుపున మంత్రులు, షియా మత పెద్దలు, పోలీస్, ఇతర శాఖల అధికారులతో అనేక సమన్వయ సమావేశాలను నిర్వహించినట్లు తెలిపారు.మొహరం ఊరేగింపు శాంతియుత వాతావరణ లో జరిగే విధంగా 3000 వేల మందితో గట్టి బందోబస్తును ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన తెలియజేశారు. మొహరం ఊరేగింపును పురస్కరించుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని ఆయన తెలియజేశారు. ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ట్రాఫిక్ డిసిపిల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.10వ మొహరం ఊరేగింపు మార్గాలను ఆయన సౌత్ జోన్ డిసిపి స్నేహ మెహ్రా, ట్రాఫిక్ డిసిపి వెంకటేశ్వర్లు, ఇతర అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రశాంతమైన వాతావ రణలో మొహరం ఊరేగింపు జరిగే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజలు కూడ పోలీసులకు సహకరించి మొహరం వేడుకలు శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా సహకరించాలని సీపీ సివి ఆనంద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఇకపై మూడు నెలలకొకసారి జాబ్ మేళాలు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్య, ఐటీ** శాఖల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నట్లు మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఉన్నత విద్య, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలపై సమీక్ష నిర్వహించిన ఆయన, రాష్ట్ర నిరుద్యోగులకు శుభవార్త తెలిపారు. స్కిల్ పోర్టల్ ను సెప్టెంబర్ 1 నాటికి సిద్ధం చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ పోర్టల్ ద్వారా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉద్యోగ మేళాలు నిర్వహించాలని సూచించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాలకు భాషా సబ్జెక్టు మార్కులను సగటుగా ఇవ్వాలని తెలిపారు. ఆగస్టు నాటికి డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలని ఆదేశించారు.స్కిల్ (నైపుణ్య) పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే రెజ్యూమె ఆటోమేటిక్‌గా సిద్ధమయ్యేలా ఉండాలన్నారు లోకేష్. రాష్ట్రంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు కార్యక్రమాన్ని ఉద్యోగాల కోసం ఈ పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాల పనితీరుపై ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ఢిల్లీ పర్యటన అనంతరం ఐటీఐల అభివృద్ధికి కేంద్రం రూ.600



కోట్లు కేటాయించిందని అధికారులు మంత్రికి వివరించారు. ఆగస్టు 7 నుంచి అక్షరఆంధ్ర పేరుతో రాష్ట్రంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తామన్నారు. మరోవైపు ఇటీవల జరిగిన పరీక్షల్లో డీఎస్సీ లో ఎంపికైన వారికి ఆగస్టు నాటికి నియామక ఉత్తర్వులు ఇవ్వాలని అధికారులకు సూచించారు.హైస్కూల్ ప్లస్‌లో లెక్చరర్ల నియామకంపై చర్యలు తీసుకోవాలని డిగ్రీలో యూజీసీ నిబంధనల ప్రకారం కోర్సులు ఉండాలన్నారు. ఇకపై మూడు నెలలకొకసారి జాబ్ మేళాలు ఇకపై మూడు నెలలకొకసారి జాబ్ మేళాలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్రంలో కాలేజీల్లో సీట్ల భర్తీలో విద్యార్థుల అంగీకారం, ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు కెరీర్ కౌన్సెలింగ్, వృత్తి విద్య, వ్యక్తిగత భద్రతపై శిక్షణ ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ సూచించారు.గతంలో ఆలస్యం అయిన నియామకాల విషయంలో ఇకనుంచి వేగంగా చర్యలు తీసుకోవాలని, విద్యారంగంలో ఖాళీలను భర్తీ చేయడం తక్షణ అవసరమని పేర్కొన్నారు.మొత్తంగా చూస్తే, మంత్రి లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయాలు విద్యార్థులు, నిరుద్యోగ యువతకు కొత్త ఆశలను కలిగిస్తున్నాయి. రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి నూతన దిశగా మంత్రిత్వ శాఖ అడుగులు వేస్తోంది. పోర్టల్, ఉద్యోగ మేళాలు, ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకోసం తీసుకుంటున్న చర్యలు నిరుద్యోగ యువతకు ఊరట కల్గిస్తున్నాయి.

# సికింద్రాబాద్‌విశాఖ వందేభారత్ కోచ్ల పెంపు

**సికింద్రాబాద్ మరియు విశాఖపట్నం** మధ్య నడుస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణికుల నుంచి విశేష స్పందనను పొందుతోంది. రోజు రోజుకూ పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఈ రైలుకు అదనంగా 4 కోచ్‌లు కలిపారు. ఇప్పటివరకు 14 ఏసీ చైర్ కార్ కోచ్‌లు ఉండగా, వాటిని 18కి పెంచినట్లు రైల్వే శాఖ తెలిపింది.పూర్తి షెడ్యూల్ వివరాలు సికింద్రాబాద్ నుంచి ఉదయం 5:05 గంటలకు బయల్దేరే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20707) మధ్యాహ్నం 1:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. అక్కడ నుండి తిరుగు ప్రయాణంగా మధ్యాహ్నం 2:30 గంటలకు బయల్దేరే ట్రైన్ (20708) రాత్రి 11:00 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. వేగవంతమైన ప్రయాణానికి అందుబాటులో ఉండే ఈ వందేభారత్ రైలు సమయ పరంగా కూడా ప్రయాణికులకు అనుకూలంగా



మారుతోంది.ప్రయాణికుల కోసం మెరుగైన సదుపాయాలు కోచ్‌లు పెంపుతో ప్రయాణికుల సంఖ్య పెరగనుండటంతో, టికెట్లు పొందడానికి మెరుగైన అవకాశం లభించనుంది. అధునాతన సౌకర్యాలతో కూడిన వందేభారత్ రైలు, ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన ప్రయాణానుభవాన్ని అందిస్తోంది. కోచ్‌ల పెంపుతో ప్రజలకు మరింత అనుకూలత కలుగుతుందని రైల్వే శాఖ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# మీకంటూ ఓ పద్ధతి లేదా? హైడ్రాపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో** జరుగుతున్న ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలోని చెరువుల వద్ద నిర్మించిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైకోర్టు, సుప్రీం కోర్టులు వరుసగా గంభీర వ్యాఖ్యలు చేస్తూ, ప్రభుత్వానికి తగిన రీతిలో హెచ్చరికలు జారీచేస్తున్నాయి. చట్టబద్ధత, ప్రక్రియలు పాటించకుండా తక్షణమే కూల్చివేత చర్యలు చేపట్టడం న్యాయపరంగా సమర్థించదగినది కాదని స్పష్టం చేస్తున్నాయి.తెలంగాణ వంటకాళ పుస్తకాలు పిటిషనర్ల వాదనలు తనకు తానుగా అక్రమ నిర్మాణమని నిర్ధారించి కూల్చివేయడం సరికాదంది. తాజాగా సున్నం చెరువు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించకుండా ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా, సర్వే నిర్వహించకుండా అక్రమ నిర్మాణాల పేరుతో హైడ్రా కూల్చివేత చర్యలు చేపట్టింది. దీనిని సవాలు చేస్తూ ఎస్ ఐఈటీ మారుతి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మరోఆరుగురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.న్యాయస్థానాల స్పష్టత హైకోర్టు జస్టిస్ సి.వి. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ -పిటిషనర్ తరఫు న్యాయవాది ఎం.వి.దుర్గాప్రసాద్ వాదనలు వినిపిస్తూ ఎలాంటి నోటీసులు



ఇవ్వకుండా హైడ్రా జోక్యం చేసుకుంటోందని తెలిపారు. హైడ్రా తరఫు న్యాయవాది కౌటూరి పవన్ కుమార్ వాదనలు వినిపించారు. శేరిలింగంపల్లి మండలం గుట్టలబేగంపేట సర్వే నం 12,13 అల్లాపూర్ సర్వే నం.31లో పిటిషనర్లతో పాటు దాని ప్రభావం ఉన్న అందరికీ నోటీసులు జారీ చేసి సర్వే నిర్వహించాలంటూ మార్చిలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.బోర్ల ద్వారా నీటి సరఫరా - హైకోర్టు ఆదేశాలు ఈ ఉత్తర్వులను అడ్డుపెట్టుకుని పిటిషనర్లు ఈ సర్వే నంబర్లలోని బోర్ల నుంచి కలుషిత నీటిని ట్యాంకర్ల వస్తున్నందున చెరువులను పునరుద్ధరించాల్సి ఉందని లేదంటే లోతట్టు ప్రాంతాలు ముంపునకు అక్రమ నిర్మాణాలైనా తొలగించడానికి ఓ విధానం ఉందని వ్యాఖ్యానించారు. విచారణ వాయిదా ప్రస్తుతం యథాతథస్థితి కొనసాగించాలంటూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రాంతంలోని బోర్ల నుంచి పిటిషనర్లు నీటిని తరలిస్తుంటే ఆ వాహనాలను సీజ్ చేయాలని, వాటిని విడుదల చేయరాదని ఆదేశించారు. గుట్టలబేగంపేటలోని ఉన్న సర్వే నం.12,13, అల్లాపూర్ సర్వే నం.31కి సంబంధించి డాక్యుమెంట్లను పిటిషనర్లు సమర్పించారు. అక్కడ అన్ని పత్రాలను పరిశీలించిన తర్వాత వివాదం లేని పక్షంలో చెరువు పునరుద్ధరణ పనులకు అనుమతి కోరుతూ హైకోర్టుకు దరఖాస్తు చేయాలని హైడ్రాకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సర్వే నంబర్లలో యథాతథస్థితిని కొనసాగించాలంటూ విచారణను ఈనెల 17కు వాయిదా వేశారు. అంశంపై సుప్రీం కోర్టు వ్యాఖ్యలు సుప్రీం కోర్టు కూడా ఇటీవలి విచారణలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉద్దేశిస్తూ, మీకంటూ ఓ పద్ధతి లేదా? చట్టబద్ధతతో వ్యవహరించాలి. ప్రజల హక్కులను పరిగణనలోకి తీసుకోకుండా అన్యాయంగా కూల్చివేతలు సరైనవి కావు. అంటూ గట్టిగా హెచ్చరించింది.

# 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై థాక్రే సోదరులు

**మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక** పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు (ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే) మళ్లీ కలిశారు దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు.ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు.త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో వాయిస్ ఆఫ్ మరాఠీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే , మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై థాక్రే సోదరులు దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన



సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు. ఉద్ధవ్ థాక్రే మాట్లాడుతూ: ఇది పరస్పర వాగ్దానాల కన్నా, రాళ్ళ మధ్యలో మన భాష, సంస్కృతి కోసం మన ఒక్కడే నిలబడటం ముఖ్యం" అంటూ, ఈ వేదికను సంస్కృతి రక్షణ సాధనంగా వివరించారు హిందీ భాషకు మేము వ్యతిరేకులు కాదు, కానీ దాన్ని బలవంతంగా మాపక్కన పెట్టడాన్ని తారసపడతాం" అని స్పష్టం చేశారు .రాజ్ థాక్రే అన్నారు. బాలథాక్రే ఈ బంధాన్ని ఏం చేసినా పూనుకోలేకపోయాడు, కానీ సీఎం ఫడ్నవీస్ మమ్మల్ని ఈ వేదికపై కలిసిపెట్టాడు" అంటూ హాస్యంగా, కానీ ప్రభావవంతమైన వ్యాఖ్యను చేశారు .మన భార్య కంటే మా మాతృభాష మహారాష్ట్రమే పైగా ఉంది.

# వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు పై ట్రంప్ సంతకం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్** వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్‌ఖి పై సంతకం చేశారు. ఈ బిలును ఆయన జూలై 4, ఇండిపెండెన్స్ డే సందర్భంగా వైట్‌హౌస్‌లో జరిగిన వేడుకల్లో అధికారికంగా చట్టంగా మార్చారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ట్రంప్, దేశంలో ప్రజలంతా ఇంత హర్షాతిరేకంగా ఉన్న దృశ్యం నేను ఇంతకు ముందు ఎప్పుడూ చూడలేదు. ఈ బిలుతో అన్ని వర్గాలకు రక్షణ లభించనుంది" అని పేర్కొన్నారు. పన్ను తగ్గింపులతో ప్రజలకు ఊరట ఈ బిల్లో ప్రధానంగా ట్యాక్స్ కట్స్ (పన్ను తగ్గింపులు)కు పెద్దపీట వేశారు. మధ్యతరగతి ప్రజలు, చిన్న స్థాయి వ్యాపారులు దీనివల్ల స్వల్పకాలికంగా అయినా ఊపిరి పీల్చుకునే అవకాశం పొందనున్నారు. ఈ మార్పులు దేశ ఆర్థిక వ్యవస్థలో తాత్కాలిక ఊతాన్ని కలిగించేలా రూపొందించినట్లు ప్రభుత్వం తెలిపింది. పన్నుల భారం తగ్గించడమే కాకుండా, పెట్టుబడులను ఆకర్షించేందుకు కూడా ఇది ఉపయుక్తమవుతుందని ట్రంప్ వ్యాఖ్యానించారు. వ్యయ నియంత్రణకు దిశా నిర్దేశం ట్యాక్స్ కట్స్‌తో పాటు ప్రభుత్వం వ్యయ నియంత్రణపై కూడా దృష్టి పెట్టింది. అనవసరమైన ఖర్చులను తగ్గిస్తూ, ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గించడమే లక్ష్యంగా బిల్లు రూపొందించబడింది. దీని ద్వారా సమర్థవంతమైన పరిపాలన, సమతుల్యతతో కూడిన అభివృద్ధికి దోహదం చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ చొరవ తీసుకుని తీసుకువచ్చిన ఈ బిలు



రాబోయే అమెరికన్ రాజకీయాల్లో, ఆర్థిక రంగంలో కీలక మలుపుగా మారనుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

# పాకిస్థాన్‌కు మసూజ్ అజర్ ఎక్కడున్నాడో తెలియదు

**పాకిస్తాన్ :** భారత్ మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్, జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ ఆచూకి ఇంకా ప్రశ్నార్థకంగానే మిగిలి ఉంది. తాజాగా పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నేత బిలావల్ భుట్టో కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌కు కూడా మసూజ్ అజర్ ఎక్కడున్నాడనే విషయం తెలియదని తెలిపారు. ఒకవేళ అతడు పాక్‌లోనే ఉన్నట్లు భారత్ నిరూపిస్తే.. అతడిని మేము అరెస్టు చేయడాన్ని ఆనందంగా భావిస్తామని అన్నారు. ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదిలాఉండగా.. భారత మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ అయిన మసూద్ అజర్‌కు దేశంలో జరిగిన పలు భారీ ఉగ్రదాడులతో సంబంధాలు ఉన్నాయి. 2001లో పార్లమెంటుపై దాడి, 26/11 ముంబయి దాడులు, 2016 పటాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడి, అలాగే 2019లో పుల్వామా ఉగ్రదాడితో కూడా అతడికి సంబంధాలు ఉన్నాయి. అంతర్జాతీయ ఉగ్రవాది గుర్తింపు 2019లో ఐక్యరాజ్య సమితి మసూద్ అజర్‌ను అధికారికంగా గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించింది. అయితే 1999లో కందాహర్ ఫ్లైట్‌ను ఉగ్రవాదులు హైజాక్ చేసినప్పుడు.. బందీలను విడిపించేందుకు భారత కస్టడీలో ఉన్న మసూద్ అజర్‌ను విడుదల



చేయాలంటూ డిమాండ్ చేశారు. దీంతో భారత ప్రభుత్వం అతడిని నుంచి విడుదల చేసింది. ఆ తర్వాత అతడి ఆచూకి గురించి ఎవరికీ తెలియలేదు. చాలామంది పాకిస్థాన్‌లో ఉండి ఉంటాడని భావిస్తున్నారు. కానీ పాక్ మాత్రం అతడు అఫ్గానిస్థాన్‌లో ఉన్నట్లు భావిస్తోందని బిలావల్ బుట్టో అన్నారు. ఒక ఉగ్రవాదిని విడిచిపెట్టి దేశాన్ని కాపాడిన రోజులు.

## ఫిన్‌టెక్ పెట్టుబడుల్లో మూడో స్థానంలో భారత్..

**భారత** ఏడాది ప్రథమార్థం (జనవరిజూన్)లో భారత ఫిన్‌టెక్ రంగం 889 మిలియన్ డాలర్ల (దాదా పు రూ.7,600 కోట్లు) సమీకరించిందని ఒక నివేదిక వెల్లడించింది. 2024 ద్వితీయార్థంలో సమీకరించిన 1.2 బిలియన్ డాలర్ల (సుమారు 10,300 కోట్ల)తో పోలిస్తే ఇది 26 తక్కువ. 2024 ప్రథమార్థంలో వచ్చిన 936 మి.డాలర్ల (రూ.8,000 కోట్ల)తో చూస్తే 5 తక్కువని వెల్లడించింది. గ్లోబల్ ఫిన్‌టెక్ పెట్టుబడుల్లో భార త్.. ప్రపంచంలో భారత్ మూడో స్థానంలో నిలి చింది. మొదటి రెండు స్థానాల్లో అమెరికా, బ్రిట న్‌ఉన్నాయి. నిధుల సమీకరణలో భారత ఫిన్ టెక్ రంగం కొద్దిగా నెమ్మదించింది. ప్రారంభ స్థాయి పెట్టుబడులు స్థిరంగా ఉండటం, కొను గోలు కార్యకలాపాల్లో వృద్ధితో పెట్టుబడిదార్ల ఆ సక్తి బలంగా ఉందని స్పష్టమవుతోంది. ముఖ్య ంగా వినూత్నత ఆధారిత మోడళ్లపై ఆశావ హంగా ఉన్నార్న అని ట్రాక్షన్ సహవ్యవ స్థాపకులు నేహ సింగ్‌వెల్లడించారు. ఫిన్‌టెక్ రంగంలో బెంగళూరు ఆధిపత్యం కొనసాగు తోం దని, తద్వారా అంతర్జాతీయ ఫిన్‌టెక్‌లో భారత్ స్థానం బలంగా ఉందని తెలిపారు. విలీనం కొను గోలు లావాదేవీలు ఫిన్‌టెక్ రంగ కంపె నీల్లో సీడ్ స్టేజ్, లేట్ స్టేజ్ పెట్టుబడులతో పో లిస్తే ప్రారంభ స్థాయి పెట్టుబడులు మెరుగ్గా ఉన్నాయి. సీడ్ స్టేజ్ స్టార్టప్‌లు 91.2 మి. డాలర్లు సమీకరించాయి. 2024 ద్వితీయార్థం (126 మి.డాలర్ల)తో చూస్తే ఇవి 27 తక్కువ. 2024 ప్రథమార్థంలో వచ్చిన 137 మి. డాల ర్లతో పోలిస్తే 33 క్షీణించాయి. ప్రారంభ స్థాయి సంస్థలు మాత్రం 361 మి.డాలర్లు సమీకరిం చాయి. 2 024 ద్వితీయార్థంలో వచ్చిన 329 మి. డాలర్లతో చూస్తే 10 వృద్ధి నమోదైంది. 2 024 ప్రథమార్థంలో సమీకరించిన 9 శాతంతో పోలిస్తే 9 పెరిగాయి. నగరాల వారీగా పెట్టుబడుల ప మాత్రం 437 మి.డాలర్లకు తగ్గాయి. 2024 ద్వితీ యార్థం (745 మి.డాలర్ల)తో పోలిస్తే 41 , 2024 ప్రథ మార్థం (467 మి.డాలర్ల)తో చూస్తే 6 చొప్పున క్షీణత కనిపించింది.

# మరోసారి మైక్రోసాఫ్ట్‌లో భారీ లేఆఫ్స్

**అమెరికాతో** పాటు పలు దేశాల్లో నమోదవుతున్న భూ కంపాలు పెను సంచలనంగా మారుతున్నాయి. అమెరికాతో పాటు అర్జెంటీనా, పెరూ, ఫిలిప్పైన్స్‌లో కూడా భూ కంపాలు నమోదవుతున్నాయి. దీంతో యుగాంతం దిశగా అడుగులు పడుతున్నాయనే ప్రచారం సాగుతోంది. వరుస భూకంపాల నేపథ్యంలో బాబా వంగా జోస్యంపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. అమెరికాలో వరుసగా స్వల్ప భూ కంపాలు నమోదవుతున్నాయి. ప్రజల్లో భయాందోళనలు టెక్సాస్, కాలిఫోర్నియాలలో భూమి కదులు తోంది. ఈ నేపథ్యంలో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అర్జెంటీనా, పెరూ, ఫిలిప్పైన్స్‌లో కూడా భూ కంపాలు నమోదవుతున్నాయి. తైవాన్‌లో నూ భూమి కంపించింది. మరోవైపు జపాన్‌ను వరుస భూకంపాలు వణికిస్తున్నాయి. టొకారా దీవుల సమూహంలో గత రెండు వారాలుగా భూమి నిరంతరం కంపిస్తూనే ఉంది. జూన్ 21 నుంచి ఇప్పటివరకు అక్కడ ఏకంగా 900 సార్లు భూప్రకంపనలు నమోదవడంతో తీవ్ర ఆందోళన కలుగుతోంది. సగటున గంటకు మూడుసార్లకు పైగా భూమి కంపిస్తుండటంతో స్థానికులు భయంతో వణికిపోతున్నారు. సునామీ హెచ్చరికలు జారీ బుధవారం కూడా ఇదే ప్రాంతంలో 5.5 తీవ్రతతో మరో భారీ భూకంపం సంభవించింది. దీంతో అధికారులు వెంటనే సునామీ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, కాసేపటికే వాటిని ఉపసంహరించుకున్నారు. ఈ వరుస పరిణామాలతో అప్రమత్తమైనయంత్రాంగం అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. జపాన్ వాతావరణ సంస్థ అధికారి అయాటకా ఎబిటా ఈ వివరాలను ధృవీకరించారు. ఒక్కరోజే అత్యధికంగా 183 సార్లు ప్రకంపనలు జూన్ 23న ఒక్కరోజే అత్యధికంగా 183 సార్లు ప్రకంపనలు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. నిరంతరం భూమి కదులుతున్నట్లే అనిపిస్తోంది, ఏం జరుగుతుందోనని భయంగా ఉంది" అని ఒక స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. టొకారా దీవుల్లో జనాభా తక్కువగా ఉండటం ఒక్కటే ఊరటనిచ్చే అంశం. ఇక్కడ మొత్తం 12 దీవులు ఉండగా, ఏడింటిలో మాత్రమే సుమారు 700 మంది ప్రజలు నివసిస్తున్నారు.తాజాగా 5.5 భూకంపం రిక్టారు స్కేలుపై నమోదు అయింది. దీంతో అధికారులు వెంటనే సునామీ హెచ్చరికలు కూడా జారీ చేశారు. వరుస భూంకపాల నేపథ్యంలో యుగాంతం తప్పదని ప్రచారం సాగుతోంది.



# అమర్‌నాథ్ యాత్రలో అపశృతి

**జమ్మూకశ్మీర్‌లోని** రాంబన్ జిల్లాలో అమర్‌నాథ్ యాత్రకు వెళ్తున్న భక్తులతో కూడిన బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో మొత్తం 36 మంది యాత్రికులు గాయపడ్డారు. ఈ ప్రమాదం జమ్మూకశ్మీర్‌లోని సురక్షితమైన ప్రదేశంగా భావించే రాంబన్ జిల్లాలోని చందర్ కోట్ ప్రాంతం లో చోటు చేసుకుంది.యాత్రి కులబస్సు అదుపుత ప్పి, ముందు నిలిచి ఉన్న ఇతర బస్సులను వెనుక నుంచి బలంగాఢీ కొట్టింది. ఈ ఘటనతో యాత్రికులు ఒక్కసారిగా భయాం దోళన కు గుర య్యారు, అయితే అధికారులు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించిన తర్వాత, చాలామంది యాత్రను కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నారని అధికారులు తెలిపారు. పవిత్ర అమర్‌నాథ్ పుణ్యక్షేత్రానికి వెళ్లే మార్గంలో చందర్‌కోట్ ప్రాంతం సాధారణంగా యాత్రికులు విశ్రాంతి తీసుకోవడానికి లేదా అల్పాహారం చేయడానికి ఆగుతారు. ప్రమాదం జరిగిన సమయంలో, యాత్రికులతో కూడిన కాన్వాయ్ కూడా అదే ప్రదేశంలో అల్పాహారం కోసం ఆగింది. ఈ సమయంలోనే, కాన్వాయ్ లోని ఒక బస్సు అకస్మాత్తుగా నియంత్రణ కోల్పోయింది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం తో, ఆ బస్సు ముందు పార్క్ చేసి ఉన్న నాలుగు ఇతర బస్సులను బలంగా ఢీ కొట్టింది. ఆ బస్సుల్లో ఉన్న యాత్రికులు ఒక్క సారిగా షాక్ కు గురయ్యారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొంత గందరగోళం ఏర్పడినప్పటికీ, స్థానిక అధి కారులు, భద్రతా సిబ్బంది వెంటనే పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. గాయప డిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ప్రమాదంపై రాంబన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కుల్బీర్ సింగ్ స్పందించారు. చందం కో ట్‌లో అల్పా హా రం కోసం కాన్వాయ్ ఆగింది. ఈ ప్రమా దంలో యాత్రికు



లకు స్వల్ప గాయాలయ్యాయి" అని ఆ యన ధృవీకరించారు. అయితే, ఎస్ఎస్పీ ఇచ్చిన సమాచారం ప్రకారం, ప్రాథమిక చికిత్స అనం తరం చాలామంది యాత్రికులు తమ యాత్రను కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇది ఒక సానుకూల పరిణామం,ఎందుకంటే అమర్ నాథ్ యాత్ర భక్తులకు అత్యంత పవిత్రమైనది. అయినప్పటికీ, గాయాల తీవ్రత కారణంగా ము గ్గురు లేదా నలుగురు యాత్రికులు తమ యాత్రను ముందుకు కొనసాగించలేని పరిస్థితి ఉండవచ్చు" అని కుల్బీర్ సింగ్ వివరించారు. వారి పరిస్థితిని వైద్యులు నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. గాయపడిన వారందరికీ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని అధికారులు హామీ అధికారులు హామీఇచ్చారు. ఈ ప్రమాదంపై తదుపరిదర్యాప్తు జరుగుతోంది.

## తగ్గిన బంగారం ధరలు

**పెట్టుబడిదారులకు గుడ్ న్యూస్.** జూలై 5న బంగారం ధరలు గణనీయంగా తగ్గిపోయాయి. అమెరికా ఉద్యోగ డేటా వెలువడిన తర్వాత అలాగే వాణిజ్య సుంకాల అంశంలో గేలీచైనా మధ్య యుద్ధ విరమణ గడువు దగ్గర పడుతున్న వేళ, గ్లోబల్ మార్కెట్లలో పసిడి ధరపై తీవ్ర ప్రభావం చూపింది.ప్రస్తుతం 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 6,000 తగ్గి రూ. 9,87,200కి చేరింది. 10 గ్రాముల ధర రూ. 600 తగ్గి రూ.98,720కి చేరింది. ఇదే తరహాలో 22 క్యారెట్ల బంగారం ధరలు కూడా తగ్గాయి. లీదిశ్రీ బంగారం ధరలు రూ. 96,735 కనిష్ఠ స్థాయిని తాకి రూ. 96,988 వద్ద నిలిచాయి. వెండి మార్కెట్లో మాత్రం స్వల్ప లాభాలు నమోదయ్యాయి. బంగారం ధరల తగ్గుదలకు ప్రధాన కారణాలు బంగారం ధరల తగ్గుదలకు ప్రధాన కారణాలు ఏంటంటే.. అమెరికా ఉద్యోగ మార్కెట్ లో స్థిరత్వం కొరవడటంగా చెప్పుకోవచ్చు. దీనితో పాటుగా వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గే సూచనలు కనిపిస్తుండటంతో పెటుబడిదారులు బంగారాన్ని వదిలి ఇతర అంశాల వైపు పెట్టుబడులకు ప్లాన్ చేస్తున్నారు. దీనికి తోడు అమెరికావియత్నాం మధ్య కొత్త వాణిజ్య ఒప్పందం కూడా బంగారం ధర తగ్గుదలకు కారణమైంది. ప్రస్తుతం బంగారం ధరలు రిద్దిసిద్ధి బులియన్స్ ఎండీ పృథ్వీరాజ్ కొఠారి ప్రకారం.. ప్రైవేట్ రంగంలో జీతాల తగ్గుదల మార్కెట్‌ను దెబ్బతీస్తోంది. మరింత ఉదార ద్రవ్య విధానం కోసం వాదనలు పెరుగుతున్నాయి. ఇక ట్రేడింగ్ పరంగా బంగారం 3,300 డాలర్లు (రూ. 96,000) నుంచి 3,400 డాలర్ల (రూ. 98,500) స్థాయిలో ట్రేడ్ అవుతుందని అంచనా. మోతీలాల్ ఓస్వాల్ సూచనల ప్రకారం, ప్రస్తుతం బంగారం ధరలు 30 పెరిగిన నేపథ్యంలో.. ఇకపై మరింత స్పష్టమైన మార్కెట్ పెట్టుబడిదారులు వేచి ఉండటం ఉత్తమం.

# మహ్మద్ సిరాజ్: సిరాజ్ సూపర్ సిక్స్.. ఇంగ్లండ్ ఆలౌట్

**ఎడ్జ్‌బాస్టన్ వేదికగా భారత్,** ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న రెండో టెస్టులో పేసర్ మహ్మద్ సిరాజ్ విజృంభించాడు. తన ఆగ్రహాన్ని బంతుల్లో చూపించి ఒంటరిగా ఆరు వికెట్లు తీసాడు. సిరాజ్ అద్భుత బౌలింగ్‌తో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 407 పరుగులకే ముగిసింది. భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 587 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇందులో శుభ్‌మన్ గిల్ డబుల్ సెంచరీ (269)తో అద్భుతంగా రాణించగా, జైస్వాల్ (87), జడేజా (89) మంచి మద్దతు ఇచ్చారు. ఈ స్కోరు ఆధారంగా భారత్‌కు 180 పరుగుల కీలక ఆధిక్యం లభించింది. బ్రూక్ – జేమీ స్మిత్ భాగస్వామ్యం ప్రభావితం ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారత బౌలర్లు దెబ్బతీశారు. కానీ హ్యారీ బ్రూక్ (158), వికెట్ కీపర్ జేమీ స్మిత్ (184 నాటౌట్) జోడీ భారీ భాగస్వామ్యంతో జట్టును నిలబెట్టారు. ఈ ఇద్దరి శతకాలతో ఇంగ్లండ్ తిరిగి ఆటపై పట్టు సాధించినట్టు కనిపించింది. భారీ భాగ స్వామ్యాన్ని ఆకాశ్ దీప్ బ్రూక్‌ను ఔట్ చేయడం ద్వారా విచ్ఛిన్నం చేశాడు. అదే సమయంలో సిరాజ్ బౌలింగ్‌లో వేగాన్ని పెంచుతూ



లోయర్ ఆర్డర్‌ను ధ్వంసం చేశాడు. సిరాజ్ ఆరు వికెట్ల ఘనత సిరాజ్ తన స్పెల్‌లో వరుసగా వికెట్లు పడగొట్టాడు. జో రూట్ (22), బెన్ స్టోక్స్ (0) లాంటి కీలక ఆటగాళ్లను పెవిలియన్‌కు పంపాడు. చివరి వరుసలో బ్యాటింగ్‌కు వచ్చిన వారిని కూడా ఆడనివ్వకుండా నిలిపేశాడు. ఆరు వికెట్లతో తన ప్రతిభను మరోసారి నిరూపించాడు.ప్రస్తుతం ఇంగ్లండ్ 180 పరుగులు వెనుకబడి ఉంది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించాల్సిన ఈ దశలో భారత్ స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. సిరాజ్ ధాటికి టెస్టు విజయం భారత పక్కన పడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి.

# షమీ ఓ క్రిమినల్..అతడిపై పోరాటం ఆగదు: హసీన్ జహాన్

**టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ,** ఆయన మాజీ భార్య హసీన్ జహాన్ మధ్య వివాదం మరోసారి వార్తల్లో నిలిచింది. తాజాగా హసీన్ జహాన్, సోషల్ మీడియాలో షమీపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. షమీకి వ్యక్తిత్వం లేదని, అతడు క్రూరమైన మనస్తత్వం ఉన్నవాడని హసీన్ జహాన్ తీవ్ర ఆరోపణలు చేశారు. వారి విడాకుల కేసులో కోర్టు ఆదేశాలు వెలువడిన కొద్ది రోజులకే ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హసీన్ జహాన్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక భావోద్వేగభరితమైన పోస్టు చేశారు. గత ఏడేళ్లుగా న్యాయపోరాటం చేస్తున్నానని, షమీ తన దురాశతో కుటుంబాన్ని నాశనం చేశాడని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని అంతమొందించడానికి, పరువు తీయడానికి ఎంతమంది క్రిమినల్స్‌కు డబ్బులిచ్చావో? వేశ్యలకు, నేరస్థులకు ఇచ్చిన డబ్బును మన కుమార్తె భవిష్యత్తు కోసం ఖర్చు చేసి ఉంటే మన జీవితం గౌరవంగా ఉండేది" అని హసీన్ జహాన్ ఆ పోస్టులో పేర్కొన్నారు. షమీని ఉద్దేశించి ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు భగవంతుడు తనకు ఎంతో ధైర్యాన్ని, సహనాన్ని ఇచ్చాడని, అందుకే నిజం కోసం ఏళ్ల తరబడి పోరాడుతూనే ఉన్నానని ఆమె తెలిపారు. "పురుషాధిక్య సమాజం లో నిందలేసి ను వ్వు మద్దతు పొందగలవేమో కష్టకాలం తప్పదు. చట్టంపై నాకు పూర్తి నమ్మకం ఉంది" అంటూ షమీ ని ఉద్దేశించి ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశా రు. మహమ్మద్ షమీ, హసీన్ జహాన్‌లకు 2014లో వివాహం కాగా, వీరికి ఒక కుమార్తె ఉంది. కొన్నాళ్లకే మనస్పర్థలు రావడంతో 2018 నుంచి విడిగా ఉంటున్నారు. హసీన్ జహాన్ ధాఖలు చేసిన గృహ హింస కేసుపై విచారణ కొనసాగుతోంది. ఈ క్రమం లోనే ఇటీవల ఆమెకు, వారి కుమార్తె సంరక్షణ కోసం భరణం చెల్లించాలంటూ కలకత్తా హైకోర్టు షమీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేప థ్యంలోనే హసీన్ జహాన్ తాజా పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది.



## ఒంటరిగా చూస్తే వణికిపోవాల్సిందే దుష్మన్ సినిమా

**సుమారు 26 సంవత్సరాల క్రితం, 1998లో** విడుదలైన దుష్మన్ చిత్రం బాలీవుడ్‌లో ఒక పెను సంచలనం సృష్టించింది. ఒక సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా, అప్పట్లో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టడమే కాకుండా, చూసినవారిని కొన్ని రోజుల పాటు నిద్రలేని రాత్రులు గడిపేలా చేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ సినిమాలోని భయంకరమైన సన్నివేశాలు, ముఖ్యంగా విలన్ పాత్ర ప్రేక్షకులను తీవ్రంగా భయపెట్టాయి. ఈ మధ్యకాలంలో సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ సినిమాలకు అద్భుతమైన ఆదరణ దక్కుతోంది. ముఖ్యంగా ఓటీటీల ఆగమనంతో ఈ జానర్ సినిమాలకు ఒక ప్రత్యేకమైన అభిమాన బృందం ఏర్పడింది. అయితే, దాదాపు రెండున్నర దశాబ్దాల క్రితమే వచ్చిన దుష్మన్ లాంటి సినిమా, నాటి ప్రేక్షకులను అంతగా భయభ్రాంతులకు గురిచేసి, బ్లాక్ బస్టర్‌గా నిలవడం విశేషం. నరమాంస భక్షకుడిగా అశుతోష్ రాణా ఉగ్రరూపం సంజయ్ దత్, కాజోల్ ప్రధాన పాత్రలు పోషించినప్పటికీ, దుష్మన్ చిత్రానికి హైలైట్ మాత్రం విలన్‌గా నటించిన అశు తోష్ రాణానే. గోకుల్ పండిట్ అనే భయంక రమైన సైకో ప్రశం సలు అందుకుంది. మనుషులను తినే ఒక నర మాంస భక్షకుడి పాత్రలో అశుతోష్ రాణా చూపిన అభినయం ప్రేక్షకులను వణికిం చింది. అతని కళ్ళు, వికృతమైన నవ్వు, క్రూరమైన చేష్టలు సినిమా చూస్తున్నంతసేపు ప్రేక్షకులకు వెన్నులో వణుకు పుట్టించాయి.




# కేరళలో నిఫా కలకలం .. 18 ఏళ్ల యువతి మృతి

**కేరళలో** ప్రాణాంతక నిఫా వైరస్ మళ్లీ కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఓ యువతి మృతి చెందింది. మరొకరు చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో, రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కీలక జిల్లాల్లో హైఅలర్ట్ ప్రకటించింది. ఘటన వివరాలు వివరాల్లోకి వెళితే, మలప్పురం జిల్లాకు చెందిన 18 ఏళ్ల ఇంటర్ విద్యార్థిని నిఫా బారిన పడి జూలై 1న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందింది. తీవ్రమైన జ్వరం, వాంతులతో బాధపడుతున్న ఆమెను కొట్టక్కల్‌లోని ఆసుపత్రికి తీసుకురాగా, అప్పటికే బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇదే సమయంలో, పాలక్కాడ్‌కు చెందిన 39 ఏళ్ల మహిళ కూడా ఇదే వైరస్‌తో బాధపడుతున్నట్లు తేలింది. వీరిద్దరి నమూనాలను పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపగా, నిఫా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ప్రభుత్వం స్పందన – హైఅలర్ట్ క్వారంటైన్ ఈ పరిణామంతో కేరళ ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగింది. ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్.. కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాల్లో హైఅలర్ట్ జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ముందుజాగ్రత్త చర్యగా, మరణించిన యువతికి చికిత్స అందించిన 43 మంది ఆరోగ్య సిబ్బందిని క్వారంటైన్‌లో ఉంచారు. నిఫా వైరస్ – సమాచారం నిఫా అనేది జంతువుల నుంచి, ముఖ్యంగా గబ్బిలాలు, పందుల ద్వారా మనుషులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఇది సోకిన వారిలో తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులతో పాటు మెదడువాపు (ఎన్‌సెఫలైటిస్) లేదా తీవ్ర శ్వాసకోశ సమస్యలకు దారితీస్తుంది. దీనికి నిర్దిష్టమైన చికిత్స లేకపోవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని అత్యంత ప్రమాదకరమైన



వ్యాధుల్లో ఒకటిగా పరిగణిస్తోంది. అప్రమత్తంగా ఉండాల్సిన జాగ్రత్తలు: పండ్లు తినే ముందు శుభ్రంగా కడగాలి, గబ్బిలాలు, పందుల నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలి. జ్వరం, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలుంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. రోగులను శుభ్రంగా చూసుకోవాలి, వ్యాధి వ్యాప్తిని నివారించేందుకు హైజీన్ పాటించాలి.

# యూపీలో రోడ్డు ప్రమాదంలో వరుడితో సహా 8 మంది దుర్మరణం

**ఉత్తరప్రదేశ్‌లోని** సంభాల్ జిల్లాలో శుక్రవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పెళ్లి వేడుకకు బయలుదేరిన వారి కుటుంబాల్లో తీరని విషాదం నెలకొంది. ఈ దుర్ఘటనలో పెళ్లికొడుకుతో పాటు ఇద్దరు చిన్నారులు సహా ఎనిమిది మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. హర్‌గోవింద్‌పూర్ గ్రామానికి చెందిన సుఖ్‌రామ్ తన కుమారుడు సూరజ్ పాల్ (20) వివాహాన్ని బదౌన్ జిల్లాలోని సిర్సౌల్ గ్రామానికి చెందిన యువతితో నిశ్చయించారు. నిన్న సాయంత్రం పెళ్లి బృందంతో కలిసి దాదాపు 11 వాహనాలు బయలుదేరాయి. అయితే, వరుడు సూరజ్‌తో పాటు మరో తొమ్మిది మంది ప్రయాణిస్తున్న మహీంద్రా బొలెరో వాహనం కాస్త వెనుకబడింది. ఈ క్రమంలోనే మీరట్‌బదౌన్ జాతీయ రహదారిపై జునావాయి పట్టణం సమీపంలోకి రాగానే బొలెరో వాహనం అతివేగంతో అదుపుతప్పి జనతా ఇంటర్ కాలేజీ ప్రహరీని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రత – సహాయక చర్యలు ప్రమాద తీవ్రతకు బొలెరో వాహనం నుజ్జునుజ్జుగా మారిపోయింది. ఈ దృశ్యం చూసిన స్థానికులు వెంటనే అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. వారిని బయటకు తీసేందుకు తీవ్రంగా శ్రమిం చారు. ఇరుక్కుపోయిన వారిని బయటకు తీయడం కష్టతరం కావడంతో, ఒక జేసీబీ సహాయంతో వాహనం భాగాలను తొలగించి క్షతగాత్రులను బయటకు తీశారు. అనంతరం వారిని సమీపంలోని కమ్యూ నిటీ హెల్త్ సెంటర్‌కు తరలిం చగా, అప్పటికే ఎనిమిది మంది మృతి చెందినట్లు వైద్యులు ధ్రు వీకరించారు. మృతుల్లో పెళ్లి కొడుకు సూరజ్ పాల్ (20) తో పాటు రవి (28), ఆశ (26), సచిన్ (22), మధు (20), కోమల్ (15), ఐశ్వర్య (3), గణేష్ (2) ఉన్నారు. తీవ్రంగా గాయపడిన హిమాన్షి మరియు దేవ అనే మరో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం వేరే ఆసుపత్రికి తరలించారు.



## ప్రియుడి కోసం 27 మందిని చంపిన యువతి

**ఇటీవల ప్రేమలకోసం మర్డర్‌లు** బాగా పెరిగి పోతున్నాయి. తాము కోరుకున్నది దక్కించు కోవడానికి మనుషులు ఎంతకైన తెగిస్తున్నారు. అందుకు అడ్డు వస్తే తల్లి, తండ్రి, పిల్లలు ఇలా ఎవరినైనా సరే అంతమొందిస్తున్నారు. ఇటీవల వరుసగా ఇవే ఘటనలు ఎదురవుతున్నాయి. అయితే ఈ ఘటన జరిగి చాలా కాలం అవుతున్న ప్పటికీ ఇప్పుడు జరుగుతున్న ఘటనల నేపథ్యంలో మరోసారి ట్రెండింగ్‌గా మారింది. తన ప్రియుడితో పెళ్లికి తల్లి అడ్డంగా ఉందని భావించి తల్లినే చంపిందో పదవతరగతి విద్యార్థిని. ఇలాంటి ఘటనే పాకిస్థాన్‌లో చోటు చేసుకుంది. తనకు ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారని ఏకంగా 27 మంది కుటుంబ సభ్యులను పొట్టన పెట్టుకుందో యువతి. పాకిస్థాన్‌లో జరిగిన ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. అసియా బీబీ సీరియస్ వార్నింగ్ పాకిస్తాన్ ముజఫ్ఫర్‌గఢ్‌కు చెందిన అసియా బీబీ అనే యువతికి కుటుంబ సభ్యులు పెళ్లి సెటిల్ చేశారు. అయితే ఆ పెళ్లి ఆమెకు ఏ మాత్రం ఇష్టం లేదు. కారణం తనకు భాయ్ ఫ్రెండ్ ఉండడమే. దీంతో చాలా కఠిన నిర్ణయం తీసుకుంది. ఏకంగా కుటుం బంలోని 27 మందికి విషం పెట్టి చంపే సింది. తనకు పెళ్లి ఫిక్స్ చేసిన సమయంలోనే ఆ పెళ్లి నాకు ఇష్టం లేదని నేను వేరే అబ్బాయిని ప్రేమిస్తున్నానని అసియా బీబీ చెప్పింది. ఆయనతో తన పెళ్లి చేయాలని కూడా కోరింది. అయితే కుటుంబసభ్యులు మాత్రం తమ బంధువు అయిన అజ్మద్‌తో మ్యారేజ్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ విషయంలో అసియా బీబీ సీరియస్ వార్నింగ్ కూడా ఇచ్చింది. తనకు ఇష్టం లేని పెళ్లిచేస్తే ఏమైనా చేస్తానని హెచ్చరించింది. అయినా కుటుంబ సభ్యులు వినలేదు. పాలల్లో ఎలుకల మందు దీంతో కుటుంబ సభ్యులు తాగే పాలల్లో ఎలుకల మందు కలిపింది. తనకు ఇష్టం లేని పెళ్లి చేసుకోలేనని పాలు ఇచ్చింది. దీంతో వారంతా అనారోగ్యంతో ఆస్పత్రి పాలయ్యారు. వీరిలో అజ్మద్‌తోసహా 18 మంది అస్వస్థతకు గురయ్యారు.. వారిలో అజ్మద్ అన్నలు, వదినలతో సహా తొమ్మిది మంది మరణించినట్లు తెలిసింది. కాగా ఈ కేసులో అసియాబీబీతో పాటు ఆమె ప్రియుడు షాహిద్ హస్తం కూడా ఉందని తేలింది. వీరిద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## తాలిబాన్‌ను రష్యా అధికారిక గుర్తింపుపై ఆఫ్ఘనుల్లో మిశ్రమ స్పందన

**తాలిబాన్** ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తించాలనే రష్యానిర్ణయం కొంతమంది ఆఫ్ఘన్లకు బలమైన ఆర్థిక వ్యవస్థకు ఒక ప్రారంభంగా కనిపిస్తోంది, మరికొందరు ఇది తమ పరిస్థితిని మెరుగుపరుస్తుందని సందేహించారు. ఇటీవలి నెలల్లో వారి ఉగ్రవాద సంస్థ" హోదాను తొలగించడం, రాయబారిని అంగీకరించడం వంటి క్రమంగా సంబంధాలను ఏర్పరచుకున్న తర్వాత, గురువారం తాలిబాన్ అధికారులను అంగీకరించిన మొదటి దేశంగా రష్యా నిలిచింది. 2021లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి దాదాపు నాలుగు సంవత్సరాలలో తాలిబన్ అధికారులను ఏ దేశం గుర్తించలేదు, రెండు దశాబ్దాల యుద్ధం తర్వాత అమెరికా నేతృత్వంలోని దళాలు ఉపసంహరించుకోవడంతో విదేశీ మద్దతు ఉన్న ప్రభుత్వాన్ని తొలగించింది. ఆఫ్ఘనిస్తాన్ ప్రపంచంలోని అత్యంత పేద దేశాలలో ఒకటి మరియు నాలుగు దశాబ్దాల సంఘర్షణ నుండి బలహీనంగా కోలుకుంటోంది. అన్ని సవాళ్లతో ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రస్తుత పరిస్థితితో, అందరూ ఆందోళన చెందుతున్నారు. ప్రపంచం ఆఫ్ఘనిస్తాన్‌ను గుర్తిస్తే, ప్రస్తుతం, చిన్న విషయం కూడా ముఖ్యమైనది" అని 58 ఏళ్ల గు ల్ మొహమ్మద్ శుక్రవారం రాజధాని కాబూల్‌లో అన్నారు.

వార్త

మీ లక్ష్యం మీద మనసు నిలుపుకోండి, అవకాశాలు లేని చోట అవకాశాలు సృష్టించండి, సఫలత మీ అడుగుజాడల్లో ఉంటుంది.

- డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం

# సిద్ధార్థ్ 3 బీహెచ్‌కే సినిమా రివ్యూ!

**సిద్ధార్థ్ నటించిన సినిమాలు** ఈ మధ్య కాలంలో పెద్దగా ఆడకపోయినా, అతని చిత్రాలు కాన్సెప్ట్ఓరియెంటెడ్ గా ఉంటాయనే నమ్మకంతో ఒక వర్గం ప్రేక్షకులు సినిమా కోసం ఎ



దురుచూశారు. పైగా, ఆకర్షణీయమైన టైటిల్ కూడా సినిమాపై ఆసక్తిని పెంచింది. మరి ఈ సినిమా చూడాలని ఆశించిన ప్రేక్షకులకు 3బీహెచ్‌కే ఎలాంటి అనుభవాన్ని ఇచ్చింది? ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాలంటే, మనం ముందుగా కథలోకి వెళ్లాలి. కథ: మధ్యతరగతి కలల ప్రయాణం 3 బీహెచ్‌కే ఈ సినిమా కథ వాసుదేవన్ (శరత్‌కుమార్) అనే మధ్యతరగతి వ్యక్తి చుట్టూ తిరుగుతుంది. భార్య, ఇద్దరు పిల్లలతో కూడిన అతని కుటుంబానికి సొంత ఇల్లు కట్టుకోవాలనేది జీవితాశయం. అయితే, అనుకోకుండా ఎదురయ్యే అవసరాలు, పిల్లలు పెరిగే కొద్దీ వచ్చే బాధ్యతలు వాసుదేవన్‌ను ఆ కలను నెరవేర్చుకోకుండా చేశాయి. సొంతింటి కల తీరకముందే వాసుదేవన్ వృద్ధాప్యంలోకి అడుగుపెడతాడు. అప్పుడు, తన తండ్రి కలను నెరవేర్చే బాధ్యతను కొడుకు ప్రభు (సిద్ధార్థ్) తన భుజాలపై వేసుకుంటాడు. విద్యార్థిగా ఎన్నో అవాంతరాలను అధిగమించి ఉన్నత విద్యను పూర్తి చేసిన ప్రభు, ఎలాగోలా ఒక ఉద్యోగాన్ని సంపాదిస్తాడు. మరి ప్రభు అయినా తన తండ్రి కలను నిజం చేశాడా? సొంతింటి కలను నిజం చేసుకునే క్రమంలో ఈ కుటుంబానికి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? అనేది ఈ సినిమాలోని మిగతా కథ. విశ్లేషణ: పాత కథకు కొత్త అల్లి? సొంత ఇంటి కలను నిజం చేసుకోవడానికి ఒక మధ్యతరగతి కుటుంబం పడే ఆరాటం ఈ సినిమా ముఖ్య ఇతివృత్తం. సరిగ్గా 37 సంవత్సరాల క్రితం, ఇదే కథాంశంతో విస్సు దర్శకత్వంలో ఇల్లు ఇల్లాలు పిల్లలు అనే సినిమా వచ్చింది. ఇలాంటి కథలను వినోదాత్మకంగా చెప్పడం నిజంగా కత్తిమీద సాము లాంటిది. ఎందుకంటే, కష్టాలు, కడగళ్లను చూడటానికి ప్రస్తుత ప్రేక్షకులు పెద్దగా ఇష్టపడటం లేదు. రెండున్నర గంటల పాటు హాయిగా నవ్వుకుని వెళ్ళడానికే ప్రేక్షకులు సినిమా హాళ్లకు వస్తున్నారు. కథలో సీరియస్‌నెస్ ఉన్నప్పటికీ, కథనం మాత్రం వినోదాత్మకంగా ఉండాలి. అప్పుడే ఇలాంటి సినిమాలు ఆడుతాయి. ఈ విషయంలో దర్శకుడు శ్రీగణేష్ కాస్త తడబడ్డాడనే చెప్పాలి. దానికి తోడు, సినిమా కూడా చాలా నెమ్మదిగా సాగింది. దానికి తోడు, సినిమా కూడా చాలా నెమ్మదిగా సాగింది. అయితే, దర్శకుడు ఎంచుకున్న కాన్సెప్ట్ మాత్రం చాలా మంచిది. మధ్యతరగతి జీవితాలను అద్దంపట్టే సన్నివేశాలను రాసుకోవడంలో దర్శకుడు కొంతవరకు విజయం సాధించాడు. ప్రేక్షకులు తమ జీవితాలను గుర్తు చేసుకునేలా కొన్ని సన్నివేశాలు తెరపై బాగా పండాయి.

# సల్మాన్ ఖాన్ బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ ఫస్ట్ లుక్ రిలీజ్




**సల్మాన్ ఖాన్ తన కొత్త** సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. ఈ చిత్రం పేరు బ్యాటిల్ ఆఫ్ గల్వాన్. ఇటీవల ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ లుక్‌లో సల్మాన్ ముఖంపై రక్తం అంటి, చేతిలో ఇనుప వైరుతో ఉన్న కర్రను పట్టుకుని చాలా సీరియస్‌గా కనిపిస్తున్నాడు. ఈ చిత్రం గల్వాన్ లోయలో భారతదేశం, పాకిస్థాన్ జవాన్ల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో తెరకెక్కుతుందని తెలుస్తోంది. గల్వాన్ ఘర్షణలో 20 మంది భారతీయ సైనికులు తమ ప్రాణాలను కోల్పోయారు. భారత సైనికులు తమ సరిహద్దును రక్షించుకోవడానికి చైనీస్ సైన్యంతో ధైర్యంగా పోరాడారు. ఈ ధైర్యసాహసాల కథాంశంతోనే బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం. అపూర్వ లఖియా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సల్మాన్ ఖాన్ కొత్త లుక్, గత చిత్రాలు ఈ వార్ డ్రామాలో సల్మాన్ ఖాన్ ఒక కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం సల్మాన్ తన లుక్‌లో మార్పులు చేసుకుంటున్నట్లు సమాచారం. ఇటీవల సల్మాన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో చాలా సన్నగా, ఫిట్‌గా ఉన్న ఒక ఫోటోను షేర్ చేశాడు, అది అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది. బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ చిత్రం సల్మాన్ కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది. ఎందుకంటే ఇది దేశభక్తి నేపథ్యం కలిగిన చిత్రం, అలాంటి చిత్రాలు ఎప్పుడూ ప్రేక్షకులను ఆకర్షిస్తాయి. సల్మాన్ ఖాన్ చివరిగా ఏ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో రూపొందిన సికందర్ చిత్రంలో నటించాడు. అయితే, ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్దగా వసూళ్లను రాబట్ట లేకపోయింది. దీంతో సల్మాన్ అభిమానులు బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రం సల్మాన్‌కు మంచి విజయాన్ని తెచ్చిపెడుతుందని ఆశిస్తున్నారు. దేశభక్తిని, సైనికుల త్యాగాలను ప్రతిబింబించే ఈ చిత్రం ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుందని చిత్ర యూనిట్ భావిస్తోంది. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెలువడే అవకాశం ఉంది.

# రూ.1600 కోట్ల బడ్జెట్‌తో రణ్‌బీర్ రామాయణ చిత్రం



**నటాలియా మీడియాలో రామాయణం గురించి ఒక వార్త** హల్‌చల్ చేస్తోంది. బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ రాముడిగా నటిస్తున్న ఈ చిత్రం, భారత సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన చిత్రంగా నిలవనుందని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. నివేదికల ప్రకారం, ఈ భారీ ప్రాజెక్టును ఏకంగా ..1600 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారట. రామాయణం: భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న అద్భుత దృశ్యకావ్యం నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం కోసం ..900 కోట్లు, రెండో భాగానికి ..700 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. మొదటి భాగంలో రామాయణ ప్రపంచాన్ని సృష్టించడానికి భారీ సెట్టింగులు, గ్రాఫిక్స్ ఉపయోగించనున్నందున బడ్జెట్ ఎక్కువగా ఉందని సమాచారం. రెండో భాగంలో ప్రధానంగా యాక్షన్ సన్నివేశాలు ఉంటాయని ఊహాగానాలున్నాయి. నేటి తరానికి రామాయణ గాథను ఓ అద్భుతమైన దృశ్యకావ్యంగా అందించాలనే లక్ష్యంతో నిర్మాతలు ఈ భారీ బడ్జెట్‌కు వెనుకాడడం లేదని సినీ వర్గాల సమాచారం. స్టార్ కాస్ట్: తారాగణంపై ఒక లుక్ రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో కనిపించనుండగా, సాయి పల్లవి సీతగా నటిస్తోంది. కన్నడ స్టార్ యశ్ రావణుడి పాత్రలో కనిపించనున్నారు. బాలీవుడ్ ప్రముఖ నటుడు సన్నీ డియోల్ హనుమంతుడి పాత్రలో నటిస్తున్నారు. ఇంకా, లారా దత్తా కైకేయిగా, రకుల్‌ప్రీత్ సింగ్ శూర్పణఖగా నటించే అవకాశాలున్నాయని వార్తలు వస్తున్నాయి. ఈ స్టార్ కాస్టింగ్ సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. విడుదల తేదీలు: రామాయణం ఎప్పుడు వస్తుంది? రామాయణం మొదటి భాగం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ఈ చిత్రాన్ని 2026 దీపావళికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దీనికి కొనసాగింపుగా, రెండో భాగాన్ని 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సినిమా భారతీయ సినిమా చరిత్రలో ఒక మైలురాయిగా నిలవాలని చిత్ర బృందం ఆశిస్తోంది.

# వెండితెరకు పరిచయం కానున్న మాజీ క్రికెటర్ సురేష్ రైనా



**భారత మాజీ క్రికెట్ స్టార్ సురేష్ రైనా** త్వరలో సినీ రంగ ప్రవేశం చేయబోతున్నాడు. తన క్రికెట్ కెరీర్‌లో మిస్టర్ ఐపీఎల్, చిన్న తలవంటి పేర్లతో అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన రైనా, ఇప్పుడు నటుడిగా కొత్త ప్రయాణం ప్రారంభించనున్నాడు. మేకర్స్ తాజాగా ప్రకటించిన వివరాల ప్రకారం, రైనా తమిళ సినీ పరిశ్రమ (కోలీవుడ్) ద్వారా నటుడిగా అరంగేట్రం చేయనున్నాడు. ఈ వార్త రైనా అభిమానులను, సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. లోగన్ దర్శకత్వంలో రైనా తొలి చిత్రం సురేష్ రైనా నటించబోయే ఈ చిత్రానికి లోగన్ దర్శకత్వం వహించనున్నారు. లోగన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాలో రైనా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం డ్రీమ్ నైట్ స్టోరీస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై నిర్మితం కానుంది. సాధారణంగా క్రికెటర్లు సినిమాల్లోకి రావడం చాలా అరుదు. ఒకవేళ వచ్చినా, వారికి సినిమా రంగం కొత్త కాబట్టి, నటనలో తమదైన ముద్ర వేయడం కొంత కష్టం అవుతుంది. అయితే, రైనాకు ఉన్న ప్రజాదరణ, అతని వ్యక్తిత్వం సినిమాకు ఏ మేరకు తోడ్పడుతుందో చూడాలి. ఈ చిత్రంలో రైనా హీరోగా నటిస్తాడా, లేక ప్రధాన పాత్రలో కనిపిస్తాడా అనే విషయాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. అయితే, అతను ఒక కీలక పాత్రలో కనిపించనున్నాడని మేకర్స్ స్పష్టం చేశారు. రైనా వంటి ఒక ప్రముఖ క్రీడాకారుడు సినిమాల్లోకి రావడం, అది కూడా తమిళ చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టడం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. తమిళ సినీ పరిశ్రమకు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. అక్కడి సినిమాలు కథాబలం, సాంకేతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తాయి. రైనా తన తొలి చిత్రాన్ని తమిళంలో ఎంచుకోవడం అతని భవిష్యత్ సినీ కెరీర్‌కు ఒక సానుకూల అంశం కావచ్చు. అధికారిక ప్రకన మరిన్ని వివరాలు చిత్ర యూనిట్ రైనాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను తాజాగా పంచుకుంది.

# ఇంకా 30-40 సంవత్సరాలు సేవ చేయాలనే ఆశ.. దలైలామా

**దలైలామా :** తన వారసుడి ప్రకటన చుట్టూ ఉన్న పుకార్లకు శనివారం దలైలామా తెరదించారు, ప్రజలకు సేవ చేయడానికి మరో 3040 సంవత్సరాలు జీవించాలని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు. మెక్లియోడ్ గంజ్‌లోని ప్రధాన దలైలామాఆలయమైన సుగ్లాగ్‌ఖాంగ్‌లో ఆదివారం తన 90వ జయంతికి ముందు జరిగిన దీర్ఘాయుష్షు ప్రార్థన కార్యక్రమంలో టెన్జిన్ గ్యాట్సో మాట్లాడుతూ, అవలోకితేశ్వరుడి ఆశీస్సులు తనతో ఉన్నాయని తనకు స్పష్టమైన సంకేతాలు మరియు సూచనలు" ఉన్నాయని అన్నారు. భారతదేశంలో ప్రవాస జీవితం - పుణ్య ఫలితాలు" చాలా ప్రవచనాలను చూస్తుంటే, నాకు అవలోకితేశ్వరుడి ఆశీస్సులు ఉన్నాయని అనిపిస్తుంది. నేను ఇప్పటివరకు నా వంతు కృషి చేసాను. ఇంకా 3040 సంవత్సరాలు జీవించాలని ఆశిస్తున్నాను. ఇప్పటివరకు మీ ప్రార్థనలు ఫలించాయి" అని టిబెటన్ ఆధ్యాత్మిక నాయకుడు అన్నారు. మనం మన దేశాన్ని కోల్పోయి భారతదేశంలో ప్రవాసంలో నివసిస్తున్నప్పటికీ, అక్కడే నేను జీవులకు చాలా ప్రయోజనం చేకూర్చగలిగాను. ఇక్కడ ధర్మశాలలో ప్రయోజనం చేకూర్చాలని మరియు సేవ చేయాలని అనుకుంటున్నాను" అని ఆయన



# వైద్య చరిత్రలో కొత్త అధ్యాయం.. కృత్రిమ మేధ సాయంతో గర్భం దాల్చిన మహిళ



**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం** నేడు ప్రపంచం మొత్తం మీద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం విస్తృతంగా విస్తరిస్తోంది. సాధారణ పనులనుంచి మొదలుకుని, అత్యాధునిక పరిశోధనల దాకా ఈ టెక్నాలజీ అనేక రంగాల్లో వినియోగించబడుతోంది. ఉద్యోగాలపై ఆందోళనలు ఉన్నా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చేస్తున్న అద్భుతాలు చూస్తే ఆశ్చర్యం కలగ కుండా ఉండదు. అందుకు ఉదాహరణగా ఇటీవల జరిగిన ఓ వైద్య విజయం నిలుస్తుంది. సుమారు 18 ఏళ్లుగా పిల్లల కోసం ఎదురు చూస్తున్న ఓ జంట కలను ఏఐ సాకారం చేసింది. ఏఐ సాయంతో మహిళ గర్భం దాల్చింది. అజూస్పర్మియా అనే సమస్యతో బాద పడుతున్న భర్త వీర్యం నుండి, ఏఐ టెక్నాలజీతో ఒక వీర్యకణాన్ని గుర్తించి, ఐవీఎఫ్ పద్ధతి ద్వారా భార్య గర్భం దాల్చింది. ఈ సంఘటన వైద్య చరిత్రలో ఒక సంచలనంగా మారింది. పెళ్లై ఏళ్లు గడుస్తున్నా సంతానం కలగకపోవడంతో ఆ దంపతులు చాలా బాధపడ్డారు. అయితే సదరు మహిళ భర్తకు అజూస్పర్మియా అనే సమస్య ఉంది. ఐవీఎఫ్ పద్ధతితో విజయవంతమైన గర్భధారణ అంటే అతని వీర్యంలో వీర్యకణాలు చాలా తక్కువగా ఉంటాయి. వాటిని పరీక్షల్లో గుర్తించడం కూడా కష్టం అని వైద్యులు కూడా తెలిపారు. దీంతో ఆ దంపతులు ఐవీఎఫ్ ద్వారా పిల్లలను కనాలని చాలా ప్రయత్నించారు. కానీ ఫలితం లేకపోయింది. సంతానం కోసం చాలా దేశాలలోని డాక్టర్లను సంప్రదించినా ఉపయోగం లేకపోయింది. ఇక లాభం లేదనుకున్న సమయంలో, వారు చివరి ప్రయత్నంగా కొలంబియా యూనివర్సిటీ ఫర్టిలిటీ సెంటర్‌ను (సీయూఎఫ్‌సీ) సంప్రదించారు. ఈ జంట సమస్య తెలుసుకున్న అక్కడ పరిశోధకులు ఒక కొత్త టెక్నిక్‌ను ఉపయోగించారు. స్పెర్మ్ ట్రాకింగ్ అండ్ రికవరీ (ఎస్‌టీఏఆర్‌స్టార్) అనే విధానంలో మహిళ భర్త వీర్యంలో దాగి ఉన్న ఒక వీర్యకణాన్ని కష్టపడి గుర్తించారు. పరిశోధకుల బృందం దాదాపు ఐదేళ్ల పాటు కష్టపడి తన కల నిజం కాబోతోందని తెలుసుకున్న ఆ మహిళ చాలా సంతోషించింది. ఆమె మాట్లాడుతూ, ఇది నిజమని నమ్మడానికి నాకు రెండు రోజులు పట్టింది అని తెలిపింది. తన సంతోషాన్ని వర్ణించడానికి మాటలు చాలడం లేదంది. సీయూఎఫ్‌సీ డైరెక్టర్ డాక్టర్ జెవ్ విలియమ్స్ ఆధ్వర్యంలోని పరిశోధకుల బృందం దాదాపు ఐదేళ్ల పాటు కష్టపడి మాట్లాడుతూ ఆ పేషెంట్ మాకు శాంపిల్ ఇచ్చారు. అందులో వీర్య కణం కోసం నిపుణులు రెండు రోజుల పాటు వెతికినా ఒక్కటి కూడా కనిపించలేదు. కానీ స్టార్ విధానంలో శాంపిల్‌ను పరిశీలిస్తే కేవలం గంటలోనే వీర్య కణాల జాడ బయటపడింది. ప్రయోజనాత్మక వైద్య విజయం కేవలం గంట వ్యవధిలో 44 వీర్య కణాలను గుర్తించాము. ఇది వైద్య రంగంలో ఒక గొప్ప మలుపు అని మాకు అప్పుడే అర్థమైంది. ఇది చాలా మంది జీవితాల్లో ఆనందాన్ని నింపుతుంది అని అన్నారు. ఈ కొత్త టెక్నాలజీతో పిల్లలు లేని దంపతులకు ఒక కొత్త ఆశ చిగురించింది. ఏఐ టెక్నాలజీ సాయంతో సంతానం పొందడం అనేది నిజంగా ఒక అద్భుతం అంటున్నారు. ఈ ఘట్టం వైద్యరంగంలో ఒక మైలురాయిగా నిలిచింది. గతంలో ఇది అసాధ్యమనే అభిప్రాయం ఉండేది. కానీ ఏఐ టెక్నాలజీ కారణంగా ఇప్పుడు ఇది సాధ్యమైంది. ఇది కేవలం ఆ దంపతుల కలను నెరవేర్చడమే కాకుండా, ఇటువంటి సమస్యలతో బాధపడుతున్న అనేక మందికి ఆశ వెలుగులు నూరుతోంది.

# మైసూరులో ప్రేమోన్మాది దారుణం - నిరాకరించిందన్న కోపంతో యువతిని పొడిచి తాళి కట్టాడు!

**ప్రేమ పేరుతో** ఓ ఉన్మాది దారుణానికి పాల్పడిన ఘటన కర్ణాటకలోని మైసూరులో తీవ్ర కలకలం రేపింది. తాను ప్రేమించిన యువతి అంగీకరించలేదన్న కోపంతో ఆమెపై కత్తితో దాడి చేసి, రక్తపు మడుగులో పడివున్న ఆమె మెడలో తాళి కట్టి సెల్ఫీ తీసుకుని పైశాచికంగా ప్రవర్తించాడు. తీవ్ర గాయాలపాలైన ఆ యువతి చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. నిరాకరణకు ప్రతిఫలంగా కత్తి దాడి శుక్రవారం సాయంత్రం యువతిని కలిసి ప్రేమకు ఒప్పుకోవాలని బలవంతంగా ఒత్తిడి చేసిన అభిషేక్, ఆమె నిరాకరించడంతో ఆగ్రహానికి లోనై, తన వెంట తీసుకెళ్లిన కత్తితో దాడి చేశాడు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పాండవపురానికి చెందిన ఓ యువతిని అభిషేక్ అనే యువకుడు కొంతకాలంగా ప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం ఆమెను కలిసి తనను ప్రేమించాలంటూ ఒత్తిడి చేశాడు. ఇందుకు ఆమె తీవ్రంగా ప్రతిఘటించి, తన జోలికి రావద్దని గట్టిగా హెచ్చరించింది. దీంతో ఆగ్రహంతో రగిలిపోయిన అభిషేక్, తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెను విచక్షణారహితంగా పొడిచాడు. రక్తపు మడుగులో తాళి -సెల్ఫీ తీసిన సైకో దాడిలో తీవ్రంగా గాయపడిన యువతి రక్తపు మడుగులో పడి ఉండగా, అభిషేక్ అక్కడే మెడలో తాళి కట్టి, సెల్ఫీ తీసుకున్నాడు. ఇది ఘోరమైన పైశాచిక చర్యగా మలిచింది. ఆ దాడికి యువతి స్పృహ తప్పి కిందపడిపోగా, అంతటితో ఆగని ఆ ఉన్మాది.. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న ఆమె మెడలో తాళి కట్టి, ఓ సెల్ఫీ తీసుకున్నాడు. అనంతరం అతడే ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలించాడు. అయితే, ఆమె పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో భయపడి అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ ఆ యువతి మృతి చెందింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పరారీలో ఉన్న నిందితుడు అభిషేక్ కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.



# వైట్‌హౌస్ మీదుగా దూసుకెళ్లిన బి2 బాంబర్స్

**అగ్రరాజ్యం అమెరికా** స్వాతంత్ర్య దినోత్సవం నేడు . ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రజలు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. బాణాసంచా కాలుస్తూ, కవాతుల మధ్య సందడిగా జరుపుకున్నారు. అధ్యక్షుడి అధికారిక నివాసం వైట్‌హౌస్ లో సైతం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా 2 స్టెల్త్ బాంబర్స్ వైట్‌హౌస్ మీదుగా దూసుకెళ్లాయి. వాటికి బాల్కనీ నుంచి సతీమణి, ఫస్ట్‌లేడీ మెలానియాతో కలిసి ట్రంప్ సెల్యూట్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోని వైట్ హౌస్ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. ఇరాన్‌ఇజ్రాయెల్ యుద్ధంలో.. అమెరికా అమ్ములపొదిలోని అత్యాధునిక, వ్యూహాత్మక ఆయుధాల్లో ఒకటి. వీటిని ఇటీవలే ఇరాన్‌ఇజ్రాయెల్ యుద్ధంలో అగ్రరాజ్యం ఉపయోగించిన విషయం తెలిసిందే. టెహ్రాన్‌లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫాహన్‌లోని అణు కేంద్రాలపై జరిపిన ఈ దాడుల కోసం వీటిని ఉపయోగించింది. ఇవి అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను సైతం ఏమార్చి కచ్చితమైన దాడుల (ప్రెసిషన్ అటాక్స్)తో విరుచుకుపడగలవు. ఒక్కో బీ2 బాంబర్ ఖరీదు దాదాపు 210 కోట్ల డాలర్లు 40 వేల పౌండ్ల (18 వేల కిలోల) మందుగుండు సామగ్రిని మోసుకెళ్లగలిగే ఈ రాకాసి యుద్ధ విమానాలు అత్యంత రక్షణ కలిగిన లక్ష్యాలను సైతం నాశనం చేయగలవు. స్టెల్త్ ఫీచర్లను కలిగి ఉండే ఈ బాంబర్లను గుర్తించడం, ట్రాక్ చేయడం, ప్రతిఘటించడం చాలా కష్టం. ప్రపంచంలో ఇప్పటివరకు ఉన్న సైనిక విమానాల్లో ఇదే అత్యంత ఖరీదైనది. ఒక్కో బీ2 బాంబర్ ఖరీదు దాదాపు 210 కోట్ల డాలర్లు (రూ.18,182 కోట్లు). నార్త్‌రోప్ గ్రమ్మన్ కంపెనీ తయారు చేసిన ఈ భారీ, లాంగ్‌రేంజ్ బాంబర్ మార్గం మధ్యలో ఇంధనాన్ని నింపుకోకుండా ఏకబిగిన దాదాపు 7 వేల మైళ్లు (11 వేల కిలోమీటర్లు), ఒకసారి రీఫ్యూయలింగ్‌తో 11,500 మైళ్లు (18,500 కిలోమీటర్లు) ప్రయాణించగలదు. ప్రపంచంలోని ఏ ప్రాంతానికైనా కేవలం గంటల వ్యవధిలోనే చేరుకోగలదు. భారీ, లాంగ్‌రేంజ్ బాంబర్ మార్గం మధ్యలో ఇంధనాన్ని నింపుకోకుండా ఏకబిగిన దాదాపు 7 వేల మైళ్లు (11 వేల కిలోమీటర్లు), ఒకసారి రీఫ్యూయలింగ్‌తో 11,500 మైళ్లు (18,500 కిలోమీటర్లు) ప్రయాణించగలదు. ప్రపంచంలోని ఏ ప్రాంతానికైనా కేవలం గంటల వ్యవధిలోనే చేరుకోగలదు.





# భారమైన జ్ఞాపకాలు



## కల్ప తరువు

దివి నుంచి భువికి వర్షాన్ని రప్పించెదను
జీవకోటికి దాహార్తి తీర్చెదను
సమస్త జీవరాసులకి
ప్రాణ వాయువును అందించి
వాటి మనుగడకి దోహదపడెదను
మీకు మంచి ఫలాలును అందించి
మీ ఆకలిని తీర్చెదను
మీ ఇంట్లో వంట కొరకు
వంట చెరకునై మండెదను
నా కర్రలతో మీకు నివాసాన్ని ఏర్పరచి
మీకు ఒక గూడునిచ్చెదను
దారిలో వెళ్లే బాటసారులకి నీడనిచ్చి
నా ఒడిలో హాయిగా సేద తీర్చెదను
నా పువ్వుల్లోకి మకరందం స్వీకరించి
తేనెటీగలు మీకు తేనెనిచ్చును
ఎన్నో రకాల పక్షులకి నా గుటిలో
ఆవాసాన్నిచ్చెదను. వృద్ధాప్యంలో మీ చేతిలో
ఊతకర్రనై
మిమ్మల్ని ముందుకు నడిపించేది నేనే
మీరు కాలం చేశాక మిమ్మల్ని
పాడెనై కాటికి మోసేది నేనే
మీ చేతిలో కాలే ఆఖరి కట్టెను నేనే
మీరు నన్ను రక్షిస్తే
జననం నుంచి మరణం వరకు
సదా మీ వెన్నంటే ఉంటా.

## ప్రకృతి ఒడిలో

ఒకింత ఉల్లాసం తూనీగలు
తిరుగాడుతుంటే ఒకింత సంతోషం
సీతాకోకచిలుకలు ఎగురుతుంటే
ఒకింత ఆనందం కోయిలలు గానం
వింటుంటే ఒకింత ఆహ్లాదం
పచ్చిక బయళ్లు తలూపుతుంటే
ఒకింత మనోహరం
పూలు పరిమళం వెదజల్లుతుంటే
ఒకింత పులకింత నెమళ్లు
పురివిప్పుతుంటే ఒకింత గిలిగింత
చిలుకలు పలుకుతూ ఉంటే
ఒకింత ఆశ్చర్యం సాలీళ్లు గూళ్లు
అల్లుతూ ఉంటే ఒకింత ఉత్సాహం
సమీరం చల్లగా మీటుతూ ఉంటే ఒకింత
పరవశం
వాన తుంపరలు తాకుతూ ఉంటే
ఒకింత సంబరం అంబరాన విహంగాలను
వీక్షిస్తుంటే
ఒకింత తన్మయత్వం స్తుంటే సేద
తీరుతుంటే.

